




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








విజయవాడ VIJAYAWADA | సంపుటి : 24 Vol.No : 24 | సంచిక : 292 Issue No : 292 | ది. 31-1-2026 Date : 31-1-2026 | శనివారం Saturday | పేజీలు : 8 Pages : 8 | వెల : రూ.1/- Rs.1/-


# విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి

- ఇన్నోవేషన్లను ప్రోత్సహిస్తున్నాం... స్టార్టప్ కంపెనీలకు అండగా ఉంటున్నాం
- నీటి సంరక్షణపై కుప్పంలో పైలెట్ ప్రాజెక్ట్
- విద్యార్థులతో ముఖాముఖీలో సీఎం చంద్రబాబు
- కుప్పంలోని ఆగస్త్య అకాడమీలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టిన ముఖ్యమంత్రి
- కుప్పంలో కృష్ణా జలాలకు హారతి ఇచ్చిన సీఎం
- కుప్పంలో చంద్రబాబు మూడు రోజులు పర్యటన ప్రారంభం

**కుప్పం,జనవరి 30 (వార్తాప్రభ) :** విద్యార్థులు వినూత్నంగా ఆలోచన చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. వినూత్న ఆలోచనలకు భవిష్యత్ కాలంలో మంచి అవకాశాలు దక్కుతాయన్నారు. వినూత్నంగా ఆలోచన చేసేవారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని... యువత ఆ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు కోరారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గానికి శుక్రవారం చేరుకున్నారు. తొలి రోజు పర్యటనలో భాగంగా గుడిపల్లి మండలంలో ఆగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రాంగణంలోని టీచర్ ట్రైనింగ్ సెంటర్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రూ. 3 కోట్ల వ్యయంతో 11 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆగస్త్య విద్యాచల్ అకాడమీ టీచర్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసింది. ఏడాదికి 5 వేల మంది టీచర్లు, స్కూల్ లీడర్లను తీర్చిదిద్దేలా ఆగస్త్య విద్యాచల్ అకాడమీ శిక్షణ ఇవ్వనుంది. ఆధునిక, శాస్త్రీయ శిక్షణా కేంద్రంగా అగస్త్య విద్యాచల్ అకాడమీకి జాతీయ స్థాయిలో మంచి పేరుంది. ఐ×జులులు, బ్లాక్ రిసోర్స్ సెంటర్లు, లైవ్ ఇంట్రాక్షన్ కోసం టూ వే బ్రాడ్ కాస్ట్ స్టూడియోలతో అత్యాధునిక ఏర్పాట్లు ఈ టీచర్ ట్రైనింగ్ సెంటర్లో చేశారు. అకాడమీలోని శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి ట్రైనింగ్ సెంటరుకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు అకాడమీ ప్రాంగణంలోనే లెర్నర్స్ అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్ కు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రూ.10 కోట్ల వ్యయంతో అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మించేలా ప్రణాళికలను సిద్ధం చేసింది ఆగస్త్య అకాడెమీ సెంటర్. ప్రస్తుతం 240 మందికి అకాడెమిషన్ ఫెసిలిటీ కల్పిస్తుండగా... దీన్ని మరింత విస్తరిస్తూ ఆగస్త్య విద్యాచల్ అకాడెమీ నిర్మాణాలు చేపట్టింది. ఇదే ప్రాంగణంలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఒబెరాయ్ విజిటర్స్ సెంటర్ కు సీఎం శంకుస్థాపన చేశారు. మల్టీ మీడియా ఎక్స్ పీరియన్స్ కలిగించేలా విజిటర్స్ సెంటర్ రూపకల్పన చేసినట్టు ఆగస్త్య విద్యాచల్ అకాడెమీ ప్రతినిధులు సీఎంకు వివరించారు.





**ట్రైనింగ్ పరిశీలన... విద్యార్థులతో ముఖాముఖి..** ట్రైనింగ్ తీసుకుంటున్న టీచర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పలకరించారు. రకరకాల కిట్లతో టీచర్ ట్రైనింగ్ ఇస్తున్న విధానాన్ని పరిశీలించారు. పిల్లలకు సులువుగా అర్థమయ్యే రీతిలో బోధన ఏ విధంగా చేయాలనే అంశంపై శిక్షణ తీసుకుంటున్నట్టు సీఎంకు టీచర్లు వివరించారు. ఆ తర్వాత అలాగే ఆగస్త్య విద్యాచల్ అకాడెమీలోని ఆడిటోరియంలో విద్యార్థులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. అకాడెమీ చేపడుతున్న కార్యక్రమాలు, విద్యార్థులకు శాస్త్ర, సాంకేతికాంశాలపై అందిస్తున్న శిక్షణపై వీడియో ప్రదర్శనను విద్యార్థుల మధ్యలో కూర్చొని ముఖ్యమంత్రి చూశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖ్యమంత్రి ఇంటరాక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఈ సంస్థ ఛైర్మన్ రామ్ జీ రాఘవన్ తో నాకు 25 ఏళ్ల నుంచి పరిచయం. మంచి ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభిస్తానని నాతో చెప్పారు... నేను అంగీకరించాను. 25 ఏళ్లుగా ఈ అకాడమీని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఇండియాలో ప్రముఖ సెంటరుగా పేరు తెచ్చుకుంది. స్వచ్ఛమైన వాతావరణంలో ఈ అకాడెమీ ఏర్పాటైంది. ఈ అకాడెమీలో చేపడుతున్న విధానాలే ఏపీ ఫ్యూచర్ విధానాలు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలను అందిపుచ్చుకోవాలి. అలా అందిపుచ్చుకోవడం వల్లే ఐటీ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాళ్లు విస్తరించారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశాను... ఇప్పుడు ఏఐ గురించి అందరూ ఆలోచన చేయాలని చెబుతున్నాను."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**భవిష్యత్ ఎలా ఉండబోతోందో విద్యార్థులు అంచనా వేయాలి..**

"విద్యార్థుల ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి... భవిష్యత్ మనదే. రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త ఆవిష్కరణలు వస్తాయి. కొత్త ఆవిష్కరణలకు, స్టార్టప్ కంపెనీలకు అవకాశాలు దక్కేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెట్టాం. డ్రోన్, స్పేస్ సిటీ వంటి వాటితో భవిష్యత్ రంగంలో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. భవిష్యత్ భారతదేశం ఎలా ఉండబోతోందనే అంశంపై విద్యార్థులు కూడా అవగాహన పెంచుకోవాలి. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు... ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను గమనించాలి. విద్యుత్ రంగంలో మార్పులు వస్తున్నాయి... విద్యుత్ కొనుగోళ్లు ఛార్జీలు తగ్గించగలిగాం. టెక్నాలజీని అందిపుచ్చుకుంటే విద్యుత్ ఛార్జీలను తగ్గించవచ్చు. కుప్పాన్ని ప్రయోగశాలగా చూస్తాను... ఇక్కడికి అన్ని రకాల టెక్నాలజీలను తెస్తున్నాం. హంద్రీ-నీవా ద్వారా కుప్పం వరకు నీళ్లను తెచ్చాం... నీటి భద్రత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. నీటి సంరక్షణ విషయంలో ఆగస్త్య అకాడెమీ ప్రతినిధులు వినూత్నంగా ఆలోచన చేయాలి. నీటి సంరక్షణ, నీటి సద్వినియోగం విషయంలో కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు చేపడదాం."అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, కుప్పం స్థానిక నేతలు పాల్గొన్నారు

# అన్నిరంగాల్లో ఎపిని నెం.1గా చెయ్యడమే మా లక్ష్యం

● అన్నిరంగాల్లో ఎపిని నెం.1గా చెయ్యడమే మా లక్ష్యం ● పాదయాత్ర ద్వారా సమాజం నుంచి ఎంతో నేర్చుకున్నా ● కూటమి ప్రభుత్వం వచ్చాక యువతకు 4లక్షల ఉద్యోగాలు కల్పించాం ● అభివృద్ధి వికేంద్రీకరణ, క్లస్టర్ బేస్డ్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం ● పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేలా చర్యలు ● సిఎస్ ఆర్ తరహాలో పరిశోధనలకు కూడా పరిశ్రమలు నిధులివ్వాలి ● కాకినాడ జేఎన్టీయూ లో హలో లోకేష్ పేరిట విద్యార్థులతో యువనేత ముఖాముఖి



**కాకినాడ,జనవరి 30 (వార్తాప్రభ) :** అన్నిరంగాల్లో ఆంధ్రప్రదేశ్ ను నెం.1గా ఉంచాలన్నదే మా లక్ష్యం. అందులో విద్యార్థులంతా భాగస్వాములయ్యేలా మీ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నదే నా ధ్యేయం. ఇందుకోసం శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కాకినాడ జేఎన్టీయూ లో హలో లోకేష్ పేరిట నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానాలిచ్చారు. కార్యక్రమానికి జేఎన్టీయూ ఈసిఇ 3వ సంవత్సరం విద్యార్థిని ప్రాప్తి సంధానకర్తగా వ్యవహరించారు. జీవితంలో మనం కొన్ని నిర్ణయాలు తీసుకుంటాం, ఆ నిర్ణయాలే మన జీవితాన్ని మారుస్తాయి. పాదయాత్ర నిర్ణయం నా జీవితాన్ని మార్చేసింది. రాష్ట్రంలో కోట్లాది ప్రజలు, యువత ఆశలు, ఆకాంక్షలు, సమస్యలను తెలుసుకునే అవకాశం లభించింది. పాదయాత్రలో ఎంతో నేర్చుకున్నా. నాటి అనుభవాలనే ఇప్పుడు ప్రభుత్వంలో అమలు చేస్తున్నాం. ప్రభుత్వంలోకి రావడంతోనే మా పని పూర్తికాలేదు, అసలు పని ఇప్పుడే మొదలైంది. ఇకపై నెలకు ఒకసారి విద్యార్థులను కలవాలని భావిస్తున్నాను. దీనిద్వారా విద్యార్థుల ఆకాంక్షలు, మనోగతాన్ని తెలుసుకునే అవకాశం కలుగుతుంది. మీరు అద్భుతమైన ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. సమస్యలు చెప్పారు. మీ ఫీడ్ బ్యాక్ సీరియస్ గా తీసుకుంటాం. మీ సలహాలు కరిక్యులమ్ ఇంప్రూవ్ మెంట్ కు దోహదపడతాయి. ఏ స్థాయిలో ఉన్నా మోరల్ వాల్యూస్ మరువద్దు. నైతికవిలువలు నేర్పించేందుకు చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ సలహాదారుగా నియమించాం. ఆయనకు కేబినెట్ ర్యాంకు ఇస్తే ప్రభుత్వం నుంచి ఎటువంటి సదుపాయాలు తీసుకోవడం లేదు. అమ్మకు చెప్పలేని పని మనం చెయ్యకూడదు అని గొప్పమాట చెప్పారు. అది సింపుల్, పవర్ ఫుల్ మాట.

# ప్రజా క్షేత్రంలో మహిళా యువశక్తి!!

● బరిలో యువ కిరణం బొడ్డుపల్లి శ్రావణి ● 25ఏళ్ల వయసులో హేమా హేమీలకు సవాల్ ● 56వ డివిజన్లో వికసించనున్న కమలం ● మోదీ సంక్షేమం - ఇంటింటికీ భాగ్యం





**పెద్దపల్లి/ గోదావరిఖని,జనవరి 30 (వార్తాప్రభ) :** రామగుండం కార్పొరేషన్ ఎన్నికల బరిలో 56వ డివిజన్ ద్వారకా నగర్, తిలక్ నగర్, రమేష్ నగర్ నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బొడ్డుపల్లి శ్రావణి రంజిత్ కుమార్ తన నామినేషన్ దాఖలు చేసి ప్రచారంలో దూసుకుపోతున్నారు. కేవలం 25 ఏళ్ల అతి చిన్న వయసులోనే జాతీయ పార్టీ గుర్తింపు పొందిన ఆమె, రాజకీయాల్లో తలలు పండిన హేమాహేమీ నాయకులకు సైతం పెను సవాల్‌గా నిలుస్తున్నారు. గత దశాబ్ద కాలంగా ప్రాణాలకు తెగించి పార్టీ కోసం శ్రమిస్తున్న ఒక సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవంగా ఈ అవకాశాన్ని అభివర్ణిస్తూ, కష్టపడే తత్వమున్న మహిళగా తనను ఆదరించాలని ఆమె ఓటర్లను కోరుతున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడమే తన ప్రధాన లక్ష్యమని, 56వ డివిజన్లో కమలం వికసించడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు తనను ఒక బిడ్డగా, చెల్లిగా భావించి ఆశీర్వదించాలని, ప్రజా సేవకు అంకితమవుతానని ఆమె భావోద్వేగంతో విజ్ఞప్తి చేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విజయకేతనం ఎగురవేస్తానని స్పష్టం చేస్తూ, తనకు మద్దతుగా నిలిచిన నాయకులకు అలాగే కార్యకర్తలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


**మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో**

I. A. No. 48/2025
in
O. S. No. 26/2025

Between:
ఓలేటి సత్యనారాయణ ... పిటీషనర్/వాది
మరియు
మొహమ్మద్ ఖలీల్ ... రెస్పాండెంట్ /ప్రతివాది

TO :-
**రెస్పాండెంట్ / ప్రతివాది :**
మొహమ్మద్ ఖలీల్, S/o. రజాక్, వ్యాపారం, R/o. డోర్ నెం. 5-80, కెన్నెడీ రోడ్, మచిలీపట్నం.

పై నెంబరు I. A. 48/2025 in O. S. 26/2025 లో రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు నోటీసు నిమిత్తం ది. 23-02-2026 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30 ని. లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందు మూలంగా తెలియ చేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**వాయిదా తేది : 23-02-2026**
**పేర్ని సురేష్ బాబు**
పిటీషనర్/వాది తరపున న్యాయవాది
మచిలీపట్నం.
30-01-2026

**మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో**

O. S. No. 26/2025

Between:
ఓలేటి సత్యనారాయణ ... వాది
మరియు
మొహమ్మద్ ఖలీల్ ... ప్రతివాది

TO :-
**ప్రతివాది :**
మొహమ్మద్ ఖలీల్, S/o. రజాక్, వ్యాపారం, R/o. డోర్ నెం. 5-80, కెన్నెడీ రోడ్, మచిలీపట్నం.

పై నెంబరు O. S. 26/2025 లో ప్రతివాది అయిన మీకు నోటీసు నిమిత్తం ది. 23-02-2026 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30 ని. లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందు మూలంగా తెలియ చేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**వాయిదా తేది : 23-02-2026**
**పేర్ని సురేష్ బాబు**
వాది తరపున న్యాయవాది
మచిలీపట్నం.
30-01-2026


# పీ - 4లో పలువురికి చేయుత



**ఇబ్రహీంపట్నం,జనవరి 30 (వార్తాప్రభ) :** మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు పీ - 4 కింద పలువురికి శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. గొల్లపూడికి చెందిన ఎం.ధనమ్మ భర్త ఇటీవల మరణించాడు. ఇద్దరు చిన్న పిల్లలు చదువుకుంటున్నారు. పిల్లల ఫీజుల నిమిత్తం రూ.10 వేలు అందజేశారు. కాచవరం గ్రామానికి చెందిన రాంబాబు కుమారుడు మానసిక వైకల్యంతో బాధపడుతున్నాడు. రాంబాబు ఇంటి వద్దే వెల్డింగ్ పని చేసుకోవడానికి మిషన్ కొనుగోలుకు రూ.10 వేలు అందించారు. మరో రూ.10 వేలు అందించనున్నారు. కొండపల్లి ముత్యాల చెరువులో ఒంటరిగా జీవిస్తున్న ఇమ్మిడిశెట్టి పద్మావతి మందులు కొనుగోలుకు రూ.5 వేలు అందించారు. అదే ప్రాంతంలో పిట్టల సక్కుబాయి గురువారం రాత్రి మరణించగా మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ ఛైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్ చార్జి చనమోలు నారాయణ, పెనుగొండ శ్రీనివాసరావు, కందుల భోగారావు, బి.ఎస్.వి.సుబ్బారావు, మున్సిపల్ కో - ఆప్షన్ మెంబర్ యర్రంశెట్టి నాని, కమిషనర్ కె.వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.


**ఉద్యోగ ప్రకటన....**

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ రైతు పేట నందు గల కృష్ణ వెన్నెల మహిళా సొసైటీ క (Ap Sacs Project) నందు పనిచేయుటకు ప్రాజెక్టు మేనేజర్ కావలెను. విద్యార్హతలు M.A Socialozy, MSW ఉన్నవారు అర్హులు. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..... సంప్రదించవలసిన ఫోన్ నెంబర్. 9398581299..

**అడ్రస్ : ప్రాజెక్టు పిడి, కృష్ణ వెన్నెల మహిళా సొసైటీ, రైతు పేట... నందిగామ... ఎన్టీఆర్ జిల్లా...**


# జర్నలిస్టుల ఫ్రీ బస్సు పాసులు ఉమ్మడి జిల్లాలకు వర్తిస్తాయి

● జర్నలిస్టులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు - ఆర్టీసీ ఈడి (ఆపరేషన్) వెల్లడి





**విజయవాడ,జనవరి 30 (వార్తాప్రభ) :** విశాఖ జిల్లా, గాజువాక డిఎం ఆర్టీసీ అధికారిక వాట్సాప్ గ్రూప్ లో జర్నలిస్టుల ఫ్రీ బస్సు పాసులు ఏ జిల్లాలో ఇష్యూ అవుతే ఆ జిల్లాకే వర్తిస్తాయని అనే అధికారిక మెసేజ్ ను ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నాయకులు ఆర్టీసీ ఈ.డి.(ఆపరేషన్) అప్పలరాజు దృష్టికి తీసుకువెళ్లారు. అంతేకాక వాట్సాప్ లో పాస్ ఇష్యూ అయినా జిల్లా సరిహద్దు దాటితే రాష్ట్ర పాసులకు 1/3 లేదా జిల్లాకు సంబంధించిన పాస్ లు అయితే పూర్తి టికెట్ ను ఇవ్వవలసింది ఆ వాట్సాప్ లో డి ఎం కండక్టర్లను ఆదేశించి ఉన్నారు. ఆర్టీసీ అధికారిక వాట్సాప్ మెసేజ్ ఫోటోను ఈ.డి.కి ఏ.పి. ఎం.పి.ఏ. నాయకులు ఈడికి చూపించారు. వారు వెంటనే స్పందించి ఇది కరెక్ట్ కాదు, జర్నలిస్టుల ఫ్రీ బస్సు పాసులు ఉమ్మడి జిల్లాకు చలామణి అవుతాయని ఆర్టిసి విశాఖ రీజినల్ మేనేజర్ కి ఫోన్ చేసి తెలుపుతూ జర్నలిస్టు మిత్రులతో సమస్య రాకుండా చూడవలసిందిగా ఆదేశించారు. గాజువాక డిపో వెబ్ సైట్లో ఉన్న ఆ సమాచారాన్ని తొలగించవలసిందిగా పేర్కొన్నారు. ఇంకా విశాఖ జిల్లా పరిధిలో ఈ రకమైన సమస్యలు తలెత్తితే ఆర్టీసీ ఆర్ఎం 9959225580 లేదా డిప్యూటీ సిటిఎం 9959225582 కు ఫిర్యాదు చేయవచ్చుని ఆర్టీసీ ఈ.డి. పేర్కొన్నారు. ఆర్టీసీ ఈడిని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, నాయకులు ఆర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహార్ పరామర్శ



**విస్సన్నపేట,జనవరి 30 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో టిడిపి సీనియర్ నాయకుడు నాదెండ్ల సత్యనారాయణ ఇటీవల మరణించడంతో ఆయన సతీమణి ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల నాగమణిని మరియు కుటుంబ సభ్యులను రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శి అవార్డు గ్రహీత ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు తుమ్మలపల్లి అనిల్ చంటి తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ విద్యార్థులకు ప్రశంసా పత్రాల అందించిన జేసీ ఇలక్కీయ



**విస్సన్నపేట,జనవరి 30 (వార్తాప్రభ) :** రీజనల్ స్థాయి ప్రతిభ పాటవ పోటీలలో విజేతలైన వికాస్ విద్యార్థులకు ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ ప్రశంసా పత్రాలను అందజేశారు. చిత్రలేఖనం థర్డ్ ప్రైజ్ బిల్లా వెంకటకృష్ణ, క్విజ్ పోటీలలో టీ లోకేష్ తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రశంసా పత్రాల అందుకున్న వికాస్ విద్యార్థులను ఈ సందర్భంగా వికాస్ విద్యాసంస్థల అధినేత డైరెక్టర్ నర్సిరెడ్డి నరెడ్ల ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణమాచారి వికాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 216 జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం..

**●15 మందికి గాయాలు ముగ్గురికి తీవ్ర గాయాలు....**





**కృత్తివెన్ను,జనవరి 30 (వార్తాప్రభ) :** 216 జాతీయ రహదారి ప్రమాదాలకు నిలయమైంది. శుక్రవారం తెల్లవారుజామున సుమారు4:30 గంటల సమయంలో గోదావరి జిల్లాలోని అంతర్వేది శ్రీ లక్ష్మీ సభ్యులు నరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి తిరిగి వెళుతున్న నాగాయలంక మండలశీ సోర్ల గొంది గ్రామస్తులు ప్రయాణిస్తున్న వాహనం బంటుమిల్లి మండలం పెందుర్రు గ్రామం వద్ద అదుపుతప్పి కల్వర్టర్ ను ఢీ కొట్టింది. ఈ వాహనంలో మొత్తం 17 మంది ప్రయాణికులు ఉండగా 15 మందికి గాయాల పాలయ్యారు. వారిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న బంటుమిల్లి పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకుని క్షతగాత్రులను మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మంచు కారణంగా వాహన డ్రైవర్ నిద్రమత్తుగలో నే కారణం అయ్యి ఉండవచ్చు అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. బంటుమిల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు....

## రానా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి






**హనుమాన్ జంక్షన్,జనవరి 30 (వార్తాప్రభ) :** దేశానికి స్వాతంత్ర్యాన్ని, ప్రపంచానికి అహింస మార్గాన్ని చూపిన మహాత్ముడు,మానవ విలువలకు ప్రతీకగా నిలిచిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుంకర సాంబశివ రాయల్ ఆధ్వర్యంలో కానుమోలు గ్రామంలో హై స్కూల్ విద్యార్థి విద్యార్థినిలతో కలిసి మహాత్మా గాంధీచిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పెరికిడు గ్రామంలోరాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుంకర సాంబశివ రాయల్ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొట్టాపుప్రవీణ్ కుమార్, బండారు సత్యనారాయణ, షేక్ రహీం, అంబల్ల వెంకటరంగారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకు ఘన నివాళులు అర్పించిన వైసిపి పెద్దలు



**విస్సన్నపేట,జనవరి 30 (వార్తాప్రభ) :** సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వతంత్ర సమూపార్జనలతో సంపూర్ణ స్వేచ్ఛను అందించిన మన జాతిపిత మహాత్మా గాంధీ మరవలేని మరుపురాని మహోన్నతమైన వ్యక్తి అని ఎంపీపీ గద్దల మల్లయ్య అన్నారు. పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ పాల్గొన్నారు. ఆయనతోపాటు మండల ఆ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు తదితరులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు మాట్లాడుతూ 1948 జనవరి 30వ తేదీన నాథూరామ్ గాడ్సే చేతిలో న్యూఢిల్లీలోని బిర్లా హౌస్ లో ఆయన అర్చక గురయ్యారని ఆ రోజును షాహిద్ దేవాస్ లేదా అమరవీరుల దినోత్సవం గా పాటిస్తూ సత్యం అహింస అనే ఆయన ఆదేశాలను దేశానికి చేసిన సేవలను మనమందరం స్మరించుకుంటున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఆయన వర్ధంతి సందర్భంగా రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి ప్రధాని మరియు ఇతర ప్రముఖులు రాజ్ ఘాట్ వద్ద నివాళు లర్పిస్తారన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు మాట్లాడుతూ గాంధీజీ అహింసా మార్గంలో సాగించిన స్వాతంత్ర సత్యాగ్రహం భారత దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా కార్యదర్శి శిరసాని ప్రకాష్ మాట్లాడుతూ 20వ శతాబ్దపు అత్యంత ప్రసిద్ధ అహింసా ప్రచారకుడైన ఆయన హింసాత్మక ముగింపు ఎదుర్కోవడం జరిగిందని పిటిషన్ ఉంటే స్వాతంత్రం కోసం నాయకత్వం వహించడంలో ప్రముఖ పాత్ర పోషించిన మోహన్ దాస్ మహాత్మ( గొప్ప ఆత్మ) కరంచంద్ గాంధీ ఆగస్టు 19 47 సంవత్సరంలో ఉపఖండాన్ని భారతదేశ మరియు పాకిస్తాన్ అనే ప్రత్యేక స్వతంత్ర రాష్ట్రాలుగా విభజించడాన్ని బ్రిటిష్ దేశం యొక్క అత్యంత గొప్ప చర్యగా ప్రశంసించారని ఆయన చెప్పారు. హిందువులు ముస్లింలు మరియు సిక్కుల మధ్య చాలా రేగిన హింస మరియు ఆగస్టు 15వ తేదీ 1947 సంవత్సరం స్వాతంత్ర దినోత్సవానికి ముందు వేలాది మందిని వారి గృహాల నుండి బహిష్కరించడం చూసి ఆయన దీక్ష చేయడం జరిగింది అన్నారు. దేశ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడిన ఆయనకు భారతరత్న వంటి అత్యున్నత పురస్కారాలు అందించాలని ఆలోచన కలగకపోవడం మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయిందని ఇప్పటికైనా ఆయన కుటుంబానికి అత్యున్నత పురస్కారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి మంగా జయరాజు, సోషల్ మీడియా ఇన్చార్జి జయకర్, చశీద్రుపట్ల గ్రామ సర్పంచ్ భూభత్తుల బాలకొండయ్య, గొర్రె లాజర్, కాపు నాయకులు మాజీ వార్డ్ మెంబర్ నాంచారయ్య, నటరాజ్, దళిత నాయకులు మేకల రవి, డాక్టర్ దాస్,చిన్నప్ప,బీసీ నాయకులు పెండెం విక్రం, కోట శ్రీను,వార్డ్ మెంబర్ సీతారామయ్య, ముస్లిం నాయకులు దస్తగిరి బాజీ ఆర్యవైశ్య కుల బాంధవులు ఎర్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,జనవరి 30 (వార్తాప్రభ) :** మద్దాయి కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దానపురెడ్డి భాస్కర్ రావు అధ్యక్షతన భారత జాతిపిత, భారత స్వతంత్ర ఉద్యమ నిర్మాత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలవేసి ప్రధానోపాధ్యాయులు ఘన నివాళ్లు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్య మంలో సత్యం, అహింస, శాంతి, మార్గాల ద్వారా భారతీయ ప్రజలను ఏకం చేసి బ్రిటిష్ ప్రభుత్వం నుంచి స్వాతంత్రం సాధించడంలో మహాత్మా గాంధీ ఆదర్శప్రాయుడని, భారత జాతి మొత్తం ఆయన అడుగుజాడల్లో నడవాలని ఎల్లప్పుడూ సత్యమునే పలకాలని తాను నమ్మి అదే సిద్ధాంతాలను భావిభారత పౌరులకు ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప త్యాగశీలి, మహాత్మా గాంధీ అని విద్యార్థులకు సూచించారు. 1948 జనవరి 30న నాదు రామ్ గాడ్సే మహాత్మా గాంధీని హత్య చేశారు. మహాత్మా గాంధీ స్వతంత్ర ఉద్యమంలో సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల ద్వారా హిందూ ముస్లిం ప్రజలందరినీ ఏకం చేసి భారతీయ ప్రజల ఐక్యతతో బ్రిటిష్ ప్రభుత్వం బానిస సంకెళ్ల నుంచి భారతదేశానికి స్వతంత్రం సాధించడంలో గాంధీజీ జీవితం మనందరికీ ఆదర్శప్రాయం ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో పయనిద్దాం అని సూచించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పి నాగేంద్ర రావు, కె నవ్య, బి జాన్సన్, జె పద్మ, యు శివ నాగరాజు, పి డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం

**తిరువూరు,జనవరి 30 (వార్తాప్రభ) :** తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో జాతిపిత మహాత్మా గాంధీ 78 వ వర్ధంతిని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా తిరువూరు మండల, పట్టణ మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, జీవన్ బాబు, బొడ్డు ప్రకాశరావు,ఉప్పలపాటి లక్ష్మీ దాస్,గంజా కృష్ణమోహన్, ఊటుకూరు అశోక్ కుమార్, రామిశెట్టి శ్రీనివాసరావు, మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం,అహింస,సత్యాగ్రహం,ఉప్పు సత్యాగ్రహం,దండి సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలతో దేశమంతటా తిరిగి ప్రజలను చైతన్య పరచి బ్రిటీష్ వారి పాలనను పాలనను పాలనను పారద్రోలి భారతదేశానికి స్వాతంత్రం సంపాదించి పెట్టిన మహనీయుడని,అలాంటి మహనీయుడిని గాడ్సే అనే మతోన్మాద దుర్మాగుడు ఆయనను అత్య చేసి భౌతికంగా లేకుండా చేశారని,ఈనాటి పాలకులు ఆయన పేరును జాతీయ ఉపాధి హామీ పథకానికి తొలగించి నారని,ఆయన పేరును ఉపాధి హామీ పథకానికి కొనసాగించాలని బి. జె.పి.ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.అదేవిధంగా స్వాతంత్ర్య పోరాటవీరుల సంస్మరణ దినోత్సవము సందర్భంగా స్వాతంత్ర్య



పోరాటంలో పాల్గొన్న త్యాగమూర్తులకు నివాళులు అర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తగుండ్ల గోపాలకృష్ణ, డాక్టర్ కడియాల నాగేశ్వరరావు, పర్వతం రామారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, చావుల రంగయ్య, మత్తి మోహనరావు, కుంచం చంద్రరావు, మేకల రవి,షేక్ సుభాని, పల్లెపాటి చరణ్ సాయి, గరికపాటి నరసింహారావు, యద్దనపూడి రాములు, కొంగల ఆదాం తదితరులు పాల్గొనినారు.

## డ్రగ్స్ పై దండయాత్ర ర్యాలీ విజయవంతం



**విస్సన్నపేట,జనవరి 30 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఎస్ ఐ అర్జునరాజు ఆధ్వర్యంలో డ్రగ్స్ పై దండయాత్ర అవగాహన ర్యాలీని ఎస్ ఐ అర్జునరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు డ్రగ్స్ వద్దు పుస్తకాలు ముద్దు,డ్రగ్స్ కాదని పుస్తకాలు కావాలని స్లొగన్స్ తో ర్యాలీ నిర్వహించారు.

## బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు నాగేశ్వరరావుకు ఘన సత్కారం



**నందిగామ,జనవరి 30 (వార్తాప్రభ) :** బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా నియమితులైన కొల్లి నాగేశ్వరరావు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి కొల్లి నాగేశ్వరరావుని శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి దిశగా కిసాన్ మోర్చా కీలక పాత్ర పోషించాలని, కూటమి ప్రభుత్వంలో రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని సౌమ్య పేర్కొన్నారు. సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో రైతులకు మరింత మేలు చేకూరేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ పిట్టల శ్రీదేవి,వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్, కూటమి నేతలు, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్ ఎస్ ఐ వెలుగుల సురేష్ ను సన్మానించిన ఆర్య వైశ్య సంగం నాయకులు



**హనుమాన్ జంక్షన్,జనవరి 30 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ ఎస్ ఐ గా వచ్చిన కొద్దికాలంలోనే వెలుగుల సురేష్ మంచి పేరు తెచ్చుకున్నారని అందుకే ఆయన్ను ప్రభుత్వం అధికారికంగా గుర్తించిందని ఆర్య వైశ్య నాయకులు పైడి సుధాకర్, కొనకళ్ళ రాజశేఖర్ అన్నారు. హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ వెలుగుల సురేష్ విధి నిర్వహణలోఅత్యుత్తమ ప్రతిభ కనబరిచినశీదుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగామచిలీపట్నం లో జిల్లా ఎస్ పి విద్యాసాగర్ నాయుడు,జిల్లా కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని హనుమాన్ జంక్షన్ ఆర్యవైశ్య సంగం ఆధ్వర్యంలో ఎస్ ఐ వెలుగుల సురేష్ ను శుక్రవారం ఉదయం ఘనంగా సత్కరించారు. చిరకాలం గుర్తుంచుకునే విధంగా ఆర్యవైశ్య సభ్యులందరూ పోలీస్ స్టేషన్ కు వచ్చి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంగం నాయకులు తవ్వా పూర్ణ చంద్రరావు,చామర్తి రాంబాబు,బొమ్మిశెట్టి రామారావు, గార్లపాటి కాళీ వరప్రసాద్,మిట్టపల్లి పద్మ లలిత,కపిలవాయి భగవతి, చలువాది రాజ్య లక్ష్మి ,నార్కిడమిల్లి ప్రసాద్,వెచ్చా వెంకటేశ్వరరావు,చామర్తి లోకనాథ్, గార్లపాటి రామకృష్ణ, గార్లపాటి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కనులపండువగా సత్యదేవుని బ్రహ్మోత్సవాలు....



**గుడ్లవల్లేరు,జనవరి 30 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరులో రెండో అన్నవరంగా ప్రసిద్ధి గాంచిన శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం కొనసాగాయి. స్వామివారికి వేద పండితులు ప్రత్యేక పూజాభిషేకాలను చేపట్టారు. స్వామివారు వివిధ రకాల పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైనుల్లో బారులు తీరారు. ఆలయ ప్రాంగణంలో ఎస్బీఐ మాజీ మేనేజర్ ఈదా కొండయ్య, జగదీశ్వరీదేవి దంపతులచే హోమాల్ని వేద పండితులు చేపట్టారు. అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కె వి విద్యార్థిని లక్ష ఐశ్వర్య కుటుంబానికి అండగా సానా సతీష్ బాబు



**కాకినాడ,జనవరి 30 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం పి. వెంకటాపురం గ్రామానికి చెందిన కేంద్రీయ విద్యాలయంలో నాలుగో తరగతి చదువుతున్న కంచపు లక్ష ఐశ్వర్య (9) గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ ఘటనపై స్పందించిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మృతురాలి కుటుంబానికి అండగా నిలిచారు. సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా సుమారు రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని రమణయ్యపేట గ్రామం, ఇంద్రకాలనీలోని బాలిక నివాసానికి వెళ్లి ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబానికి ధైర్యం చెప్పి,ఎప్పుడూ తమ ఫౌండేషన్ వారి పక్షానే ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి. వీరభద్రరావు,అంకం రెడ్డి రాము నాయుడు , శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## డా. కొల్లూరి కి ఇందిరాగాంధీ జాతీయ సేవా పురస్కారం



**పెడన,జనవరి 30 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు పెడన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) కు మరో అరుదైన గౌరవం లభించింది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జాతీయ సేవా పురస్కారానికి డా. కొల్లూరి ఎంపికయ్యారు. విశాఖపట్నం కి చెందిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖరత్న కళాపరిషత్ సెలెక్టెడ్ కమిటీ వారు ఇందిరాగాంధీ జాతీయ అవార్డును సేవా రంగంలోఆయన కి ఈ నెల 31న విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో 2026 సంక్రాంతి కళా సంబరాల్లో భాగంగా నిర్వహించు అవార్డుల ప్రధాన మహోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డును నిర్వాహకులు ఆయనకు అందజేయనున్నారు.

## కూడూరు గ్రామంలో చెరువు తవ్వకం పనులు ప్రారంభం



**పెడన,జనవరి 30 (వార్తాప్రభ) :** పెడన మండలం కూడూరు గ్రామంలో పంచాయతీ చెరువు తవ్వకం పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. జిల్లాపరిషత్ నిధులు 3.75 లక్షలు జిల్లా పరిషత్ నిధులు ను చైర్మన్ ఉప్పాల హారికా రాము మంజూరు చేసారు. సర్పంచ్ కాగిత విజయలక్ష్మి శ్రీహరి ఆధ్వర్యంలో పనులు సాగుతున్నాయి. స్వగ్రామంలోని చెరువు తవ్వకం పనులకు నిధులు కేటాయించిన జడ్పీ చైర్పర్సన్ కు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యల సాధనలో ఎస్టీయూఏపి సభ్యులు



**విస్సన్నపేట,జనవరి 30 (వార్తాప్రభ) :** 11వ పిఆర్సి గడువు ముగిసి 30 నెలలు దాటిన 12వ పిఆర్సి కమిటీ ఏర్పాటు చేయలేదని రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్లలో తీవ్ర ఆందోళన నెలకొన్నదని తమ డిమాండ్లు పరిష్కరించాలని ఎస్ టి యు ఏపీ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు చంద్రశేఖర్ కార్యదర్శి అంకరాజు జిల్లా కార్యదర్శి బల్యా, ఆర్థిక కార్యదర్శి ఆంజనేయులు జిల్లా కౌన్సిల్ రామకోటయ్య గంజినబోయిన సాంబశివరావు, వేల్పుల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి రాంబాబు హఠాన్మరణం..



**చల్లపల్లి/అవనిగడ్డ,జనవరి 30 (వార్తాప్రభ) :** చల్లపల్లి వ్యాపార ప్రముఖులు, శ్రీరామ ట్రేడర్స్ అధినేత, మానవతావాది,ఎరువుల కొట్టు రాంబాబు గారిగా ఈ ప్రాంత రైతాంగానికి, ప్రజానికానికి చిరపరిచితమైన వేములపల్లి రాంబాబు (65)హఠాన్మరణం చెందారు.శుక్రవారం మధ్యాహ్నం కార్డియాక్ అరెస్టయి అస్వస్థతకు గురికావడంతో వెంటనే కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు తరలించారు.రాంబాబును పరిశీలించిన వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు.రాంబాబు భౌతిక కాయాన్ని బంధు,మిత్రుల సందర్శనార్థం చల్లపల్లి విజయ నగర్ లోని ఆయన స్వగృహం వద్ద ఉంచారు.ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.రాంబాబు హఠాన్మరణం చెందారన్న సమాచారం తెలుసుకున్న అధికార, అనధికార ప్రముఖులతో పాటు పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు , వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులు రాంబాబు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. శనివారం ఉదయం రాంబాబు భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# కంకణాల మౌనిక రాజు భారీ నామినేషన్!!

**4వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిగా కన్ఫర్మ్**

**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతుల ఆశీస్సులతో సమరశంఖం**




పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 30 (వార్తాప్రభ ప్రతినిధి) రామగుండం నగర పాలక సంస్థ 4వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా కంకణాల మౌనిక రాజు శుక్రవారం అత్యంత ఉత్సాహంగా తన నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అలాగే వారి సతీమణి మనాలి ఠాకూర్ పూర్తి మద్దతు, ఆశీస్సులతో రంగంలోకి దిగిన మౌనిక, ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు తన నిబద్ధతను చాటిచెప్పారు. ప్రజా సంక్షేమమే తన ప్రథమ ప్రాధాన్యత అని, డివిజన్ పరిధిలోని ప్రతి సమస్యను పరిష్కరించి అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం శ్రమిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, మద్దతుదారులు భారీ సంఖ్యలో పాల్గొని ఆమెకు సంఘీభావం ప్రకటించగా, డివిజన్ అభివృద్ధికి తనను గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# మహాత్మా గాంధీకి ఘన నివాళి

**● షాపూర్ నగర్ చౌరస్తాలో రెండు నిమిషాల మౌనం ● సిపి ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ ఏసీపీ ఆధ్వర్యంలో కార్యక్రమం ● పాల్గొన్న జీడిమెట్ల లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు మరియు సామాన్య ప్రజలు**



కుత్బుల్లాపూర్, జనవరి 30, (వార్తాప్రభ) : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పోలీసులు ఘనంగా నివాళులర్పించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, కుత్బుల్లాపూర్ ఏసీపీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ చౌరస్తాలో అమరవీరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు.

**స్తంభించిన ట్రాఫిక్ - ప్రజల భాగస్వామ్యం** ఈ సందర్భంగా జీడిమెట్ల లా అండ్ ఆర్డర్ పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది సామాన్య ప్రజలతో కలిసి రోడ్డుపైనే రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన గాంధీజీ త్యాగాలను స్మరిస్తూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దుండిగల్ దోపిడీ కేసులో ముగ్గురికి ఐదేళ్ల జైలు శిక్ష

**● మేడ్చల్ కోర్టు సంచలన తీర్పు ● రూ. 24 లక్షల ఎలక్ట్రికల్ సామగ్రి దోపిడీ చేసిన నిందితులకు కఠిన కారాగార శిక్ష ● గన్ తో బెదిరించి, సెక్యూరిటీని కట్టేసిన నిందితులు ● పోలీసుల పకడ్బందీ దర్యాప్తుకు దక్కిన ఫలితం**





దుండిగల్, జనవరి 30, (వార్తాప్రభ) : దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లంపేట్‌లో జరిగిన భారీ దోపిడీ కేసులో ముగ్గురు నిందితులకు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ మేడ్చల్ కోర్టు శుక్రవారం తీర్పునిచ్చింది. అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎమ్. అర్జున్ ఈ మేరకు శిక్షా స్మృతిని ప్రకటించారు. వివరాల్లోకి వెళితే2021 జనవరి 9న అర్ధరాత్రి సమయంలో మల్లంపేట్‌లోని ప్రణీల్ ప్రణవ్ వ్యాలీ హోమ్స్‌లోకి 11 మంది నిందితులు గోడ దాటి ప్రవేశించారు. అక్కడ ఉన్న భద్రతా సిబ్బందిని తాళ్లతో కట్టివేసి, తుపాకీతో బెదిరించి దాడి చేశారు. స్టోర్ రూమ్‌లో ఉన్న సుమారు రూ. 24 లక్షల విలువైన వైర్లు, ఎలక్ట్రికల్ సామగ్రిని అపహరించారు. ఘటన జరిగిన మూడు రోజులకే పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నేరం రుజువైన శైలేంద్ర సింగ్ (A6), ధర్మేంద్ర కుమార్ (A8), సత్యభాన్ సింగ్ (A9) లకు కోర్టు ఈ క్రింది శిక్షలు విధించింది సెక్షన్ 307 (హత్యాయత్నం) 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 1,000 జరిమానా, సెక్షన్ 395 (దోపిడీ) 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 1,000 జరిమానా, సెక్షన్ 342 ఓ ఆయుధాల చట్టం చెరో 6 నెలల జైలు శిక్ష. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సృజన రెడ్డి వాదనలు వినిపించగా, దుండిగల్ పోలీసులు పకడ్బందీగా సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించారు.

## సరోజినీ ఎంక్లవ్‌లో రూ.20 లక్షల సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్.



ఎల్బీనగర్/వార్తప్రభ(జనవరి 30):హయత్ నగర్ డివిజన్‌లోని సరోజినీ ఎంక్లవ్ కాలనీలో దాదాపు రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్‌ను సమగ్ర అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని, ప్రతి కాలనీలో మౌలిక వసతులు మెరుగుపరచేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్లు పూర్తయితే కాలనీవాసులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలల భక్తి పారవశ్యం!!

**● ముద్దులొలికే మొక్కులు ● మురిసిపోయిన వనదేవతలు ● అమ్మల చెంతకు అడుగులు ● బంగారం మోసిన చిన్నారులు ● భక్తిలో పెద్దలను మించిన వైనం ● తరం మారుతున్నా తరగని సంస్కృతి**





పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 30 (వార్తాప్రభ ప్రతినిధి) గోదావరిఖనిలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర భక్తజన సంద్రమై కనిపిస్తోంది. వన దేవతలను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. అయితే, ఈ జాతరలో అందరినీ ఆకట్టుకున్న విశేషం ఏమిటంటే......పెద్దల కంటే మిన్నగా చిన్నారులు ప్రదర్శిస్తున్న భక్తి తత్పరత. తల్లిదండ్రులతో కలిసి జాతరకు వచ్చిన చిన్నారులు, దేవతలకు తమ మొక్కులు చెల్లించుకోవడంలో ఎంతో ఉత్సాహాన్ని కనబరిచారు. "బంగారం" (బెల్లం) తమ ఎత్తుకు సమానంగా తూకం వేయించుకుని, వాటిని తలపై మోస్తూ భక్తిగా వన దేవతలకు సమర్పించారు. నుదుటిన కుంకుమ తిలకం, చేతులకు మెహందీతో అలంకరించుకున్న చిన్నారులు కళ్ళు మూసుకుని ప్రార్థిస్తున్న తీరు అక్కడి భక్తులను కట్టిపడేసింది. చిన్నారులు ఎంతో నిష్కల్మషంగా, ఏకాగ్రతతో మొక్కులు చెల్లించుకోవడాన్ని చూసి అక్కడి భక్తులు ఆశ్చర్యపోయారు. ఈ దృశ్యాలు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్న వయసులోనే మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తూ, భక్తి మార్గంలో నడుస్తున్న ఈ చిన్నారులను చూసి పెద్దలు మురిసిపోతున్నారు. వన దేవతల ఆశీస్సులు ఈ చిన్నారులపై మెండుగా ఉండాలి అని తోటి భక్తులు ఆకాంక్షించారు.

# కార్మిక లోకమా కదలిరండి!!

**● లేబర్ కోడుల రద్దు పోరుబాటకై ● మోదీ సర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశంఖం ● ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి ● యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న**




పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 30 (వార్తాప్రభ ప్రతినిధి)కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె నోటీసును సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నేతృత్వంలో ఆర్జీ-3 జీఎం ఎస్.మధుసూదన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న మాట్లాడుతూ.....మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలతో ఏప్రిల్ నుండి కొత్త లేబర్ కోడ్ లను అమలు చేయాలని చూస్తోందని, దీనివల్ల కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినం 12 గంటలుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మారుస్తోందని, ఈ విధానాలను అడ్డుకోవడానికి సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. చట్టాల మార్పు కార్మిక వర్గ మనుగడకే ముప్పు అని, ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కార్మికులందరూ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నరేష్, మోహన్, రవీందర్, శివ, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## స్వర్ణకారుల ఇంట 'పసిడి' సెగ.. జగద్గిరిగుట్టలో

# కుదేలవుతున్న కులవృత్తి!

**● ఆకాశాన్నంటుతున్న ధరలతో వెలవెలబోతున్న నగల దుకాణాలు**
**● పెళ్లిళ్ల సీజన్‌లోనూ కరువైన సందడి.. ఆందోళనలో స్థానిక కంసాలీలు**
**● కార్పొరేట్ సంస్థల పోటీతో ఉపాధి కోల్పోతున్న వైనం**






జగద్గిరిగుట్ట, జనవరి 30, (వార్తా ప్రభ) : ఒకప్పుడు నిరంతరం సుత్తె దెబ్బల శబ్దంతో, కస్టమర్ల సందడితో కళకళలాడే జగద్గిరిగుట్టలోని స్వర్ణకారుల దుకాణాలు నేడు నిశ్శబ్దంగా మారుతున్నాయి. అమాంతం పెరుగుతున్న బంగారం ధరల సెగ సామాన్యుడి ఇంటి బడ్జెట్‌తో పాటు, స్థానిక చేతివృత్తిదారుల బతుకులను బుగ్గిపాలు చేస్తోంది.

**మధ్యతరగతిపై భారం** ప్రస్తుతం మార్కెట్‌లో బంగారం ధర తులం రూ. 1,74,000 మార్కును తాకగా, వెండి ధర కిలోకు రూ. 3.50 లక్షలకు చేరింది. దీంతో పెళ్లిళ్లు, శుభకార్యాలు పెట్టుకున్న మధ్యతరగతి కుటుంబాలు బెంబేలెత్తిపోతున్నాయి. గతంలో 15 నుండి 20 తులాల నగలు చేయించుకునే స్థాయి ఉన్న కుటుంబాలు, నేడు కనీసం ఐదు తులాలు చేయించుకోవడానికి కూడా తటపటాయిస్తున్నాయి. "అలంకరణ కంటే అవసరమే ప్రధానమని భావిస్తున్నాం, ఇంత ధర పెట్టి నగలు చేయించుకోవడం మా వల్ల కావడం లేదు" అని స్థానిక వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కార్పొరేట్ దెబ్బ.. ఉపాధికి గండి** ఒకవైపు ధరల పెరుగుదల ఉంటే, మరోవైపు బహుళజాతి కార్పొరేట్ సంస్థల పోటీ జగద్గిరిగుట్టలోని చిన్నపాటి నగల తయారీ యూనిట్లను దెబ్బతీస్తోంది. ఆకర్షణీయమైన ప్రకటనలు, మెషిన్ మేడ్ డిజైన్లతో పెద్ద సంస్థలు కస్టమర్లను ఆకట్టుకుంటుండటంతో, చేతివృత్తిపై ఆధారపడిన స్థానిక స్వర్ణకారులకు పని దొరకడం గగనమైపోయింది. ఆర్డర్లు లేక, కూలి పని దొరక్క అనేకమంది ఈ వృత్తిని వదిలి ఇతర పనులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

**మొండికేస్తున్న మార్కెట్** సాధారణంగా పెళ్లిళ్ల సీజన్‌లో స్వర్ణకారులు రాత్రింబవళ్లు పనిచేసేవారు. కానీ నేడు దుకాణాల్లో కనీసం ఉంగరం చేయించుకునే నాథుడు కూడా లేకపోవడంతో షాపులన్నీ వెలవెలబోతున్నాయి. ప్రభుత్వం స్పందించి సామాన్య స్వర్ణకారుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలని, పెరిగిన ధరల నుండి ఉపశమనం కలిగించాలని స్థానిక వృత్తిదారులు కోరుతున్నారు.

# మహాత్మా గాంధీకి ఘన నివాళి: అహింసా మార్గం నేటి తరానికి ఆదర్శం.

**కొలన్ హన్మంత్ రెడ్డి**

**జీడిమెట్ల విలేజ్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు**

**గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు**



కుత్బుల్లాపూర్ జనవరి 30, (వార్తాప్రభ) : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. జీడిమెట్ల విలేజ్ పరిధిలోని మహాత్మా గాంధీ విగ్రహానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చూపిన అహింసా మార్గం, సత్యం, త్యాగ భావనలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. నేటి తరం గాంధీజీ ఆశయాలను తమ జీవితాల్లో అమలు చేయాలని, సమాజంలో శాంతి, సమానత్వం నెలకొల్పేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గాంధీజీ కలలుగన్న స్వతంత్ర భారత నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ నిరంతరం శ్రమిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్, డాక్టర్ జేమ్స్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పండరి రావు, శ్రీధర్ రెడ్డి, శివకుమార్, లాయక్, జాకీర్, సంతోష్ ముదిరాజ్ పాల్గొన్నారు. వీరితో పాటు సీనియర్ నాయకులు బాలప్ప, రంగన్న, సంజీవ రెడ్డి, శ్రీనివాస్, మహిళా ప్రతినిధులు లక్ష్మి, నాగలక్ష్మి, రేవతి తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

**జాతిపిత మహాత్మా గాంధీ కి ఘన నివాళులు అర్పించిన**

## మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్.



జవహర్ నగర్, జనవరి 30:(వార్తా ప్రభ) జాతిపితమహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జవహర్ నగర్ పాపయ్య నగర్ కాలనీలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూజాతిపిత మహాత్మా గాంధీ అహింసా విధానంతో కోట్ల మంది దేశప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్ర్యం సాధించారు. గాంధీజీ బోధనలైన సత్యం, అహింస, శాంతి, సేవ అనే సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ నిత్యం పాటించాలి. స్వదేశీ, మహిళా సాధికారత, గ్రామ స్వరాజ్యం, పేదరిక నిర్మూలన వంటి గాంధీజీ ఆశయాలను నిజం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, బాలు ముదిరాజ్, భారతి, మల్లేష్, మోహన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ట్రాఫిక్

**-డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చర్యలు.**



ఎల్బీనగర్ / వార్తాప్రభ ( జనవరి 30):వనస్థలిపురం డివిజన్ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ వద్ద తీవ్ర ట్రాఫిక్ అంతరాయం, డ్రైనేజీ సమస్యలపై మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని కలిశారు. వాహనాల అస్తవ్యస్త పార్కింగ్ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు, చిన్న డ్రైన్స్ కారణంగా మురుగునీరు రోడ్డుపై పొర్లుతుండటాన్ని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే ట్రాఫిక్ ఏసీపీ, వాటర్ వర్క్స్ అధికారులతో పరిశీలన చేయించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# "వరుస దొంగతనాల కేసును చేదించిన మేడిపల్లి పోలీసులు".

**ప్రెస్ మీట్లో వివరాలు వెల్లడించిన ఉప్పల్ డిసిపి మరియు క్రైమ్ డిసిపి.**



ఎల్బీనగర్/వార్తప్రభ ( జనవరి30):చెంగిచెర్లలో రాత్రివేళ జరిగిన వరుస ఇంటి దొంగతనాల కేసులను మెడిపల్లి పోలీసులు, మల్కాజిగిరి కమిషనరేట్ సీసీఎస్ (ఉప్పల్) సంయుక్తంగా ఛేదించారు. ఈ ఘటనల్లో పాల్గొన్న ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముగ్గురు నిందితులు మరియు బిహార్‌కు చెందిన ఒక రిసీవర్‌ను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.2.04 లక్షల నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారంతో కేసులు పరిష్కరించినట్లు ఉప్పల్ డిసిపి వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డిసిపి, ఏసిపి మరియు మేడిపల్లి సిఐ, ఎస్ఐ ఇతర సిబ్బంది పాల్గొన్నారు .

## లోక కల్యాణార్థం రాగన్నగూడలో మహారుద్ర

**- సహస్రచండీ మహాయాగంలో పాల్గొన్న ఈటల రాజేందర్, కార్పొరేటర్లు.**



ఎల్బీనగర్/వార్త ప్రభ(జనవరి 30):లోక కల్యాణం, దేశ--రాష్ట్ర ప్రజల శాంతి సౌభాగ్యాల కోసం శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో, జగన్మాత సేవలో శ్రీ మెల్లూరి నవీన్ శర్మ గారి నిర్వహణలో రాగన్నగూడలో జరిగిన మహారుద్ర సహిత సహస్రచండీ మహాయాగంలో మల్కాజ్‌గిరి ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ తో కలిసి హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, బి.ఎన్. రెడ్డి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మహాయాగం శుభప్రదమని, జగన్మాత ఆశీస్సులతో దేశం, రాష్ట్రం శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి ఈ మహాయాగం ప్రజల జీవితాల్లో శుభఫలితాలు తీసుకురావాలని కోరుతూ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## వలసల నియంత్రణ: అమెరికాది ప్రలోభమా? హెచ్చరికా?

అమెరికా ఇమ్మిగ్రేషన్ చరిత్రలో ఒక వింతైన పరిణామం చోటుచేసుకుంది. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారిని ఇన్నాళ్లూ కఠినంగా శిక్షించడం, జైళ్లలో బంధించడం లేదా బలవంతంగా వెనక్కి పంపడం చూశాం. కానీ ఇప్పుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం 'చేతులు జోడించి.. పైసలిచ్చి' మరీ పంపించే వ్యూహానికి తెరలేపింది. అనధికార వలసదారులు స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్తే 2,600 డాలర్ల నగదుతో పాటు ఉచిత విమాన టికెట్ ఇస్తామన్న ప్రతిపాదన ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైందిఒత్తిడిలో అగ్రరాజ్యం అమెరికా ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక ఉదారవాదం కంటే ఆచరణాత్మక ఇబ్బందులే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం అమెరికా సరిహద్దుల్లోనూ దేశంలోని నిర్బంధ కేంద్రాల్లోనూ వలసదారుల సంఖ్య మునుపెన్నడూ లేనంతగా పెరిగిపోయింది. వీరిని పర్యవేక్షించడం..వారికి ఆహార, వైద్య సదుపాయాలు కల్పించడం.. సుదీర్ఘమైన న్యాయపరమైన ప్రక్రియను నిర్వహించడం అగ్రరాజ్యం ఆర్థిక వ్యవస్థపై పెను భారంగా మారింది. ఈ ఖర్చుతో పోలిస్తే ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు ఇచ్చి పంపడమే 'చౌకైన మార్గం' అని ప్రభుత్వం భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది క్యారెట్ అండ్ స్టిక్ పాలసీ ఈ పథకం ఒక రకమైన 'క్యారెట్ అండ్ స్టిక్' వ్యూహం. ఒకవైపు నగదు సహాయం అనే 'క్యారెట్'ను చూపిస్తూనే మరోవైపు 'సిబిపి హోమ్' యాప్ ద్వారా నమోదు చేసుకోకపోతే కఠిన చర్యలు తప్పవనే హెచ్చరికను కూడా అధికారులు ప్రదర్శిస్తున్నారు. స్వచ్ఛందంగా వెళ్లేవారికి భవిష్యత్తులో చట్టబద్ధంగా అమెరికా వచ్చే తలుపులు తెరిచి ఉంచుతామని చెబుతూనే పట్టుబడితే మాత్రం శాశ్వత నిషేధం విధిస్తామనే హెచ్చరిక ఇందులో దాగి ఉంది. అయితే ఈ పథకం ఎంతవరకు సత్ఫలితాలను ఇస్తుందనేది ప్రశ్నార్థకమే. గర్భదారిద్ర్యం నుంచి తప్పించుకోవడానికి ప్రాణాలకు తెగించి అమెరికా చేరుకున్న వలసదారులకు ఈ 2,600 డాలర్లు వారి కష్టాలకు సరిపోతాయా? ఈ నగదు ఆశతో కొత్త వలసదారులు సరిహద్దుల వైపు వచ్చే ప్రమాదం ఉందా? రాబోయే ఎన్నికల నేపథ్యంలో వలసల సమస్యను పరిష్కరించామనే ముద్ర వేయించుకోవడానికే ప్రభుత్వం ఈ 'షార్ట్ కట్' మార్గాన్ని ఎంచుకుందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి.. కేవలం డబ్బు ఇచ్చి వలసదారులను పంపించేయడం తాత్కాలిక ఉపశమనం మాత్రమే అవుతుంది. వలసలకు మూలకారణమైన పేదరికం, ఆయా దేశాల్లోని అశాంతిని పరిష్కరించకుండా కేవలం 'ఎగ్జిట్ బోనస్' ప్రకటించడం వల్ల వ్యవస్థాగత మార్పు రాదు. ఏదేమైనా ఒక దేశం తన గడ్డపై ఉన్న అక్రమ నివాసితులను వెనక్కి వెళ్ళమని బతిమాలుకుంటూ డబ్బు ఆఫర్ చేయడం అనేది ప్రస్తుత ప్రపంచ వలస సంక్షోభ తీవ్రతకు నిదర్శనం.

## నగర ప్రజలందరూ ప్రతి ఫ్రైడే ను డ్రై డే గా పాటించాలి



**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కొరకు నగర ప్రజలందరూ ప్రతి ఫ్రైడే ను డ్రై డే గా పాటించాలని విజయవాడ నగర పాలక సంస్థ బయాలజిస్ట్ వి కామేశ్వరరావు ప్రజలతో అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం భ్రమరాంబపురం ప్రాంతం లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు వీఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు.అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజల వారి ఇళ్లలో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే, డ్రై డే నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా యాంటి లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కూలర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బొండాలు ,పాత టైర్లు ఖాళీ డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చునని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బయోలజీస్ట్ కామేశ్వరరావు తో పాటు హెల్త్ సూపెర్వైసోర్ రాఘవ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ నాంచారయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా ఇన్స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఏ ఎన్ యం లు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

## చేజర్లలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

**ఘన నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పువ్వాడి శ్రీనివాసులు**



**చేజర్ల జనవరి 30 (వార్తాప్రభ)** చేజర్ల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహానికి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పువ్వాడి శ్రీనివాసరావు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవతి రమేష్ ఉపాధ్యక్షుడు బొగ్గవరపు సుధాకర్ పాల్గొని గాంధీజీకి ఘనంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి అమర్తులూరు ప్రభాకర్ అమరా జనార్ధన్ అమర సురేంద్ర శివపురం సత్యనారాయణ మాదాల కమలేష్ భాను తేజ సురేష్ నాగేశ్వరరావు మాదాల జనార్ధన్ నాయుడు దేవతి ప్రసాద్ దేవతి రాంబాబు శేషయ్య నాయుడు మునగ ఆంజనేయులు అభిమానులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించిన మాజీ మంత్రి వెలంపల్లి





**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతిపిత అహింసావాది మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని ఆర్యవైశ్య నాయకులు కొనకళ్ల విద్యాధరరావు, దింటకుర్తి వీర రాఘవ ఉదయ్ కుమార్ ల ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయం సమీపంలోగల త్రిమూర్తి చౌక్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ అహింసా మార్గంలో భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించి మహాత్మాగాంధీ ఆదర్శంగా నిలిచారన్నారు. భారత దేశానికి పరాయిపాలన నుండి విముక్తి కలిగించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీజీ కలలుగన్న 'గ్రామ స్వరాజ్యం' ఆశయాలను గత ఐదేళ్ల వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో సచివాలయ వ్యవస్థ ద్వారా నిజం చేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మహాత్మా గాంధీ ఆశయాలకు తూట్లు పొడుస్తోందని విమర్శించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం నుండి గాంధీజీ పేరును తొలగించే ప్రయత్నం చేయడం అమానుషమని, ఇది జాతిపితను అవమానించడమేనని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రస్తుతం గాంధీజీ బోధించిన సత్యం, అహింసలకు బదులుగా రెడ్ బుక్ రాజ్యాంగం, అరాచకాలు మరియు అబద్ధాల పాలన సాగుతోందని వారు ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గాంధీజీ చూపిన 'సత్యమేవ జయతే' మార్గంలోనే పయనిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య నాయకులు నాళం నాగేశ్వరరావు, ముద్దు బాలు, సంకా పరమేశ్వరరావు, పువ్వాడ వెంకటేశ్వరరావు, ఎల్లంపల్లి సుబ్బారావు, కొల్లిపర సురేష్, గురునాథం, శ్రీమన్నారాయణ, పెరుమాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## కుల మతాలకు అతీతంగా సమాజం ఎదగాలి

- అవినీతి రహిత సమాజమే గాంధీజీ కి ఘన నివాళి.
- మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే సుజనా చౌదరి...





**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గాంధీ హిల్ ఫౌండేషన్ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 78 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పాతబస్తీలోని గాంధీ హిల్ పై నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆవిష్కరించారు. అనంతరం కొండ పై ఉన్న గాంధీ స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ పాత్ర మరువరానిది అన్నారు. 1921 మార్చి 31 న గాంధీజీ సందర్శించిన ఈ ప్రాంతం గాంధీ హిల్ గా చరిత్రలోకి వెళ్లడం ఈ ప్రాంత వాసుల అదృష్టంగా పేర్కొన్నారు. గాంధీజీ బోధించిన సత్యం..అహింసా మార్గం దేశ ప్రజలకు ఆచరణీయం అన్నారు. భరత జాతికి అనేక విలువలకు దశ, దిశా నిర్దేశించిన మహనీయుడు బాపూజీ అని కొనియాడారు. గాంధీజీ సిద్ధాంతాలను మన దేశం కంటే పొరుగు దేశాలు బాగా ఆచరిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడాలి, వాళ్ల కళ్ళ మీద నిలబడాలి.. అవినీతి లేకుండా చూడాలి అనే సిద్ధాంతాలను సింగపూర్ వంటి దేశం తూచా తప్ప కుండా పాటించడం గర్వకారణమన్నారు. ఇప్పటికీ మన దేశంలో అతి పెద్ద సమస్య అవినీతి అని దానిని పారద్రోలేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ క్రిషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ స్వాతంత్రం తెచ్చిందే కులాలు , మతాలు అతీతంగా సమాజం లో ఎదగాలి అనే ఉద్దేశ్యంతో కాబట్టి మానవత్వమే అందరి కీ ఆచరణీయం అన్నారు. గాంధీజీ సందర్శించిన ఈ ప్రాంతాన్ని టూరిజం కేంద్రంగా అభివృద్ధి పర్చడంతో పాటు ఈ ప్రాంతానికి పూర్వ వైభవం తేవడానికి ఎల్లపుడు ఫౌండేషన్ కు సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గాంధీహిల్ ఫౌండేషన్ చైర్మన్ , ప్రభుత్వ సలహాదారు కేపీసీ గాంధీ , జాయింట్ సెక్రటరీ శారద, సభ్యురాలు రష్మి, సిద్దార్థ లా కళాశాల ప్రిన్సిపల్ చెన్నుపాటి దివాకర్ బాబు, మాజీ మేయర్ జంధ్యాల శంకర్, మాజీ ఐఏఎస్ దమయంతి , గాంధీ స్మారక నిధి కోశాధికారి దోగిపర్తి శంకరరావు. ఎఫ్టానిక్స్ చైర్మన్ దాసరి రామక్రిష్ణ, దూదేకుల కార్పొరేషన్ చైర్న్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం..

**సీసీ రోడ్లు, డ్రైన్ల పనులకు శంఖు స్థాపన చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి..**



**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని సర్కిల్ 1 పరిధిలో దాదాపు 2 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సుజనా చౌదరి అంకురార్పణ చేశారు. భవానీపురం 41 వ డివిజన్ లో సభాపతి రోడ్డు నుంచి కరూర్ వైశ్యాబ్యాంక్ వెనుక రోడ్డు వరకు 37.96 లక్షల అంచనా వ్యయంతో 245 మీటర్ల పొడవు, 5.5 మీటర్ల వెడల్పు తో సీసీ రోడ్డు పనులకు శిలా ఫలకం వద్ద పూజలు చేసి శంఖుస్థాపన చేశారు. అనంతరం 42 వ డివిజన్ టెలీఫోన్ కాలనీ పార్క్ రోడ్డులో 26.35 లక్షల అంచనాతో 185 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పుతో సీసీ రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేశారు. భవానీపురం ప్రాంతంలోని 43 వడివిజన్ లో బైపాస్ రోడ్డు లో జోజినగర్ 48.38 లక్షల రూపాయలు,, ఊర్మిళానగర్ జంక్షన్ ల వద్ద 48.34 లక్షల వ్యయంతో డ్రైన్ ల మీద సింగిల్ బాక్స్ కల్వర్టుల నిర్మాణం పనులను ప్రారంభించారు. భవానీపురం43 వ డివిజన్ లో దశరథరామిరెడ్డి వీధిలో 31.61 లక్షల అంచనాతో సీసీ రోడ్డు నిర్మాణం కు సంబందించిన పనులను లాంఛనంగా ప్రారంభించారు. 240 మీటర్ల పొడవు, 5.30 మీటర్ల వెడల్పు గల రోడ్డు నిర్మాణం కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఈ పనులు పూర్తయితే ఈ ప్రాంతంలో 8 డివిజన్ల ప్రజలకు డ్రైనేజీ, రోడ్ల సమస్య తీరుతుందన్నారు. నియోజకవర్గంలో అన్నీ పనులు త్వరిత గతిన పూర్తి చేస్తామన్నారు. మరి కొన్ని పనులు కూడా ప్రణాళికల దశలో ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో డవలప్ చేసి చూపిస్తామన్నారు. వెస్ట్ ను బెస్ట్ చేసే దిశగా పనులు సాగుతన్నాయని తెలిపారు. కార్యక్రమంలో దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, స్థానిక కూటమి నాయకులు ఏదుపాటి రామయ్య, అబ్దుల్ ఖాదర్, తిరుపతి అనూష, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ధైర్యం ఉంటే కల్తీ లడ్డూపై అసెంబ్లీకి రండి

- జగన్ కు సామాజిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ పోతుల బాలకోటయ్య సవాల్
- ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మీడియా సమావేశం



**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కోట్లమంది భక్తుల ఆరాధ్య దైవం తిరుపతి వెంకన్న లడ్డూ ప్రసాదాలలో కల్తీపై చర్చించేందుకు ధైర్యం ఉంటే, మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి రావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ పోతుల బాలకోటయ్య సవాల్ విసిరారు. శుక్రవారం ఆయన గురునానక్ కాలనీలోని విజయవాడ ఎంపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. లడ్డూలో పాల చుక్క కొనని కంపెనీల నుంచి రసాయనాలతో కూడిన కల్తీ నెయ్యి సరఫరా చేసి దేవుని సొమ్మును లూటీ చేశారని సిట్ దర్యాప్తులో తేలితే, తేలు కుట్టిన దొంగల్లా నెయ్యిలో జంతువుల కొవ్వు లేదని సిట్ తేల్చిందంటూ డొంక తిరుగుడు సమాధానాలు చెబుతున్నారని అన్నారు. 59 లక్షల 71 వేల కిలోల కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూల తయారీ పాపం మీది కాదా? అని ప్రశ్నించారు. హవాలా పద్ధతిలో ఏజెంట్లను నియమించి కల్తీ నెయ్యి సేకరించారని, తద్వారా రూ. 234 కోట్లు దోచారని, టిటిడి మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పిఎ చిన్నప్ప ఖాతాలో రూ. 4 కోట్ల 85 లక్షలు ఉన్నాయని ఆరోపించారు. భరత్ భాయ్ ఠాకూర్ అనే ఏజెంట్ ద్వారా విజయవాడ ప్రాంతంలోని వైసీపీ నాయకులకు కూడా రూ. 12 కోట్ల 55 లక్షలు అందాయని తెలిపారు. వీటిలో వైకాపా నాయకులు తలశిల రఘురాం, దేవినేని అవినాష్, జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు వాటాలు ఎంతో తేలాలని పేర్కొన్నారు. గత ఐదేళ్ళు హూ కిల్డ్ బాబాయి అంటే వైసీపీ నాయకులు ఒక్కరూ సమాధానం చెప్పలేదని, ఇప్పుడైనా హూ ఫీ చీటర్స్ ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. సిట్ విచారణలో రెడ్ హ్యాండెడ్ గా దొరికిన కల్తీ దొంగలు ప్రభుత్వం పై నిందలు వేస్తూ రెచ్చి పోతున్నారని, తప్పు చేసిన వారికి ఎదురు దాడి చేయటం తప్ప మరో మార్గం ఏముంటుంది? అన్నారు. ఇప్పటికైనా చేసిన తప్పుకు దేవదేవుని సన్నిధిలో పశ్చాత్తాపం చెందాలని, రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని బాలకోటయ్య డిమాండ్ చేశారు.

## ప్రజలలో చైతన్యం నింపిన మహానేత గాంధీజీ

**గాంధీ చిత్రపటానికి ఘన నివాళులు... తహశీల్దారు మస్తానయ్య**



**చేజర్ల జనవరి 30 (వార్తాప్రభ)** మహాత్మా గాంధీ వర్ధంతి వర్ధంతి సందర్భంగా శ్రీయుత చేజర్ల తహశీల్దారు ఆర్ మస్తానయ్య తమ కార్యాలయ సిబ్బందితో కలిసి మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్య సాధనలో అహింస సత్యాగ్రహ మార్గాలను అనుసరించి ప్రజలలో జాతీయ చైతన్యం నింపిన మహానేత గాంధీజీ అని కొనియాడారు.ఆయన చూపిన శాంతి సత్య సమానత్వ సందేశం నేటికీ మనందరికీ మార్గదర్శకం అన్నారు.గాంధీజీ ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో పాటించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి...

**పని హక్కుకై ప్రతిజ్ఞలో బోయి సత్యబాబు..**



**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశంలో 30 కోట్ల మందికి ఉపాధి హక్కుగా వ్యవసాయ కార్మికులు,కౌలు పేద రైతులు, వృత్తిదారులు, ఇతర గ్రామీణ పేదలకు మేలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వన్ టౌన్ నెహ్రూ బొమ్మ సెంటర్లో ఆ పార్టీ పశ్చిమ నగర శాఖ ఆధ్వర్యంలో పని హక్కుకై ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయి సత్య బాబు మాట్లాడుతూ....2005లో గ్రామీణ రైతు కూలీలకు ఉపయుక్తంగా ఉండే విధంగా రూపొందించిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. మహాత్ముని పై వివక్షతోనే కేంద్ర ప్రభుత్వం పాత చట్టాన్ని రద్దుచేసి వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. కొత్త చట్టం ప్రకారం రాష్ట్రం పై 40% భారం పడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న రాష్ట్రాలు ఈ ఖర్చు భరించలేక కొత్త చట్టాన్ని నీరుగారిచ్చే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందన్నారు. మోదీ సర్కార్ పునరాలోచించి పాత చట్టం అమలు చేయడంతో పాటు రెండు వందల రోజులకు పనిదినాలను పెంచాలని, రోజువారి కూలీని 300 నుంచి 600 కి ఇవ్వాలని, పట్టణాలకు సైతం ఉపాధి హామీ పథకాన్ని విస్తరింప చేయాలని కోరుతున్నామన్నారు. పని హక్కుకి ప్రతిజ్ఞ కార్యక్రమం లో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కే సూరిబాబు, సిపిఎం నగర కమిటీ సభ్యులు మస్తాన్, కొండారెడ్డి, కే వెంకటరత్నం, సిఐటియు నాయకులు సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి మహిళలు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే మొబైల్ కోర్టులో చట్టరీత్యా చర్యలు




**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ ఆదేశాలతో రోడ్ల పైన చెత్త వేసిన వారికి, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ప్రతి శుక్రవారం నిర్వహించే మొబైల్ కోర్టులో 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు, శుక్రవారం ఉదయం సర్కిల్-3 కార్యాలయం పటమట నందు సర్కిల్-3 పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన 19 కేసులపై విచారణ జరిపి వారికి =o. 7,150/- రూపాయలు జరిమానా విధించారు.మరోసారి మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ సందర్భంగా రోడ్లపై మాట్లాడుతూ చెత్త వేసిన మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టిన, రోడ్డుపైన పెంపుడు జంతువుల్ని ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై మొబైల్ కోర్ట్ చర్యలు తీసుకుంటుందని నగర ప్రజలని మొబైల్ కోర్ట్ జడ్జి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ హెచ్ 3 డాక్టర్ గోపాల్ నాయక్, శానిటరీ సూపర్వైజర్స్ రమేష్ బాబు, బాలాజీ శ్రీనివాస మూర్తి , శానిటరీ ఇన్స్పెక్టర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా ఏ ఐ ఐ ఎమ్ ప్రథమ వార్షికోత్సవం




**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలోని ప్రముఖ విద్యా సంస్థ పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం ఆధ్వర్యంలో ఏ ఐ ఐ ఎమ్ క్లబ్1 వ వార్షికోత్సవం, సైబర్ సెక్యూరిటీపై ఒకరోజు సెమినార్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రెసిడెంట్ పొట్టి సురేంద్ర కుమార్ , సెక్రటరీ డాక్టర్ సి.ఎ.చిత్తా అమర్ సుధీర్ , ట్రెజరర్ శ్రీ కాజా రాఘవయ్య , ప్రిన్సిపల్ డాక్టర్ యస్. శరవణ కుమార్ ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాధిపతి డాక్టర్ వి. షణ్ముఖ రావు , అసిస్టెంట్ ప్రొఫెసర్ యం.డి. ఖాసిమ్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లుఅందజేశారు.ఈ కార్యక్రమానికి ఇన్ఫోసిస్, హైదరాబాద్ కు చెందిన సీనియర్ అసోసియేట్ కన్సల్టెంట్ శ్రీమతి ముకాలహారిణి ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఆమె తన ప్రసంగంలో నేటి డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ ప్రాధాన్యతనువివరించారు. సైబర్ దాడులు, డేటా భద్రత, ఎథికల్ హ్యాకింగ్ మరియు డిజిటల్ సమాచార రక్షణలో నిపుణులపాత్ర గురించి అవగాహన కల్పించారు. అలాగే ఇన్ఫోసిస్లో తన అనుభవాలను పంచుకొని, సైబర్ సెక్యూరిటీమరియు కొత్త సాంకేతిక రంగాలలో ఉన్న కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఏ ఐ ఐ ఎమ్ క్లబ్ వార్షికోత్సవం సందర్భంగా వివిధ సాంకేతిక కార్యక్రమాలు మరియు ఇంటరాక్టివ్ కార్యకలాపాలునిర్వహించి, విద్యార్థులలో సృజనాత్మకతను మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి, క్లబ్ సభ్యులకుబ్యాడ్జెస్ అందజేసారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా వక్తకు మరియు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం ముగిసింది.

# తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని శుక్రవారం విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) కుటుంబ సమేతంగా సతీమణి కేశినేని జానకీ లక్ష్మీ, కుమారుడు కేశినేని వెంకట్, కుమార్తె కేశినేని స్నిగ్ధ లతో పాటు టిడిపి నాయకులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. తిరుమల చేరుకున్న ఎంపీ కేశినేని శివనాథ్ కు దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజల్లో పాల్గొని, భక్తిశ్రద్ధలతో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు .ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, శ్రేయస్సు, సుఖ సంతోషాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రతి కుటుంబం ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని కోరుకున్నట్లు వెల్లడించారు. స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ,రైతులు, యువత, మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కూడా ఆయన ఆకాంక్షించారు. దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి కొంతసేపు గడిపిన ఎంపీ కేశినేని శివనాథ్, తిరుమల శ్రీవారి దర్శనం తనకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.ఎంపీ కేశినేని శివనాథ్ తో పాటు ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, తెలుగుదేశం పార్టీ గంపల గూడెం మండలం అధ్యక్షుడు మానికొండ రామకృష్ణ ( ఆర్.కె) లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పుట్లమ్మ తల్లి గుడి మండపం నిర్మాణ పనులు ప్రారంభం

**సొంత నిధులతో నిర్మించనున్న జంపాల సీతారామయ్య**



**ఇబ్రహీంపట్నం, జనవరి 30 (వార్తా ప్రభ ప్రతినిధి)** :కొండపల్లి 29వ డివిజన్ పుట్లమ్మ గట్టు లో పుట్లమ్మ తల్లి గుడి నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య సొంత నిధులతో మండపం నిర్మిం చనున్నారు.మండప నిర్మాణానికి అవసరమైన 70 వేల రూపాయల ఖరీదు గల ఇనుము,ఇతర మెటీరియల్ సమకూర్చనున్నారు. శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్ రావు, కరిమికొండ బాలాజీ, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మొహమ్మద్ మెటీరియల్ అందజేశారు. గుడి కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు నిర్మాణానికి సహకరించిన జంపాల సీతారామయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు సాంబమూర్తి , కొత్తపల్లి ప్రకాష్, మేడా శ్రీనివాస్, భయ్యా రామోజీ, బసవ ఉమా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రంగుల ఉత్సవం ముగించుకొని పెనుగంచిప్రోలు చేరిన శ్రీ తిరుపతమ్మ అమ్మ వారు.



**పెనుగంచిప్రోలు, జనవరి 30( వార్త ప్రభ )** రంగుల మహోత్సవానికి జగ్గయ్యపేట కు వెళ్లిన శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారు సహదేవతలు తిరిగి భారీ బందోబస్త్ మధ్య బుధవారం జగ్గయ్యపేట నుండి పెనుగంచిప్రోలు కు అమ్మ వారి విగ్రహాల ను ప్రత్యేకంగా అలంకరించిన పల్ల కి ల ల్లో ఉంచి ఊరేగింపుగా భాజా బజం త్రిలతో ప్రత్యేకంగా అలంకరించి 8 పల్ల కిలల్లో అమ్మవార్లను ఊరేగింపుగా చిల్ల కల్లు, బీమవరం, మీదుగా పెనుగంచిప్రోలు మండలం లోని లింగగుడెం గ్రామానికి శుక్రవారం ఉదయం కీ చేరుకున్నారు. శుక్రవారం సాయంత్రం నుండి గ్రామం లో ఊరేగింపుగా పలు వీదులు తిరు గు తూ పెనుగంచిప్రోలు లో నీ అమ్మ వారి విశ్రాంతి మందిరం కు చేరుకున్నారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపి ప్రత్యేక రద్దం పై దేవతా మూర్తు ల విగ్రహాలు ఉంచి ఊరేగింపు గా ఆలయానికి చేరుకున్నారు.ఊర్లో దారి పొడవున అమ్మ వార్లకు వందలాది మేక పోతులు, కోళ్ల ను బలిచ్చారు, దీనితో రోడ్లు రక్తం తో తడిసిపోయాయి, మహిళ్లలు పల్లకిలకి ఎదురెగి హారత్తు లు ఇస్తు వారలు పోసి కొబ్బరికాయ లు కొడుతూ అమ్మ వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ కార్యనిర్వహాధికారి. బి. మహేశ్వర రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు, ఆలయ ఈ ఈ. డి. రమా, ఏ ఈ ఓ. జంగం శ్రీనివాసర రావు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, మాజీ చైర్మన్లు నూతల పాటి చెన్న కేశవరావు, కాకాని శ్రీనివాసరరావు, కర్ల వెంకటనారాయణ, లగడపాటి వెంకటేశ్వర్లు, మాదినేని వెం క ట్రా వ్, విక్రమ్, కొలిపాక బ్రాహ్మం. నాగేశ్వరరావు,నల్లపునేని కొండ, తిరుపతి రావు, రవికుమార్, వెంకటనారాయణ, లగడపాటి ప్రవీణ్, కాకాని బ్రాహ్మం,కంభం చిరాంజీవి, బాడిశా చిన్న మీరయ్య, ముళ్లగిరి రాంబాబు, కనపర్తి శ్రీనివాసరావు, ఆలయ ఏ ఇ లు రాజు, అరవింద్, సూపర్ డెంట్. రాజు, ఇన్స్పెక్టర్ తుంగ శశి కాపుర్, బొత్తుల కృష్ణ మోహన్, ఆలయ సిబ్బంది తదిపాల్గొన్నగా పోలీస్ బందోబస్త్ నందిగామ డివిజన్ పోలీస్ అధికారి తిలక్, ఆధ్వర్యంలో జగ్గయ్యపేట సి ఐ. వెంకటేశ్వ రరావు, నందిగామ సి ఐ. ఎల్. వి. నాయుడు, పెనుగంచిప్రోలు ఎస్ ఐ. అర్జున్, జగ్గయ్యపేట ఎస్ ఐ రాజు చిల్లకల్లు ఎస్ ఐ.సూర్య శ్రీనివాస్, వత్సవాయి ఎస్ ఐ.ఉమా మహేశ్వర రావు. బందోబస్ నిర్వహించడం జరిగింది అమ్మ వారి రంగులు ఉత్సవాలు ముగిసాయి

## బీసీ మహిళా న్యాయవాది రమాదేవికి ఏజీపీ బాధ్యతలు.

**ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌కు బిఎస్పార్ కృతజ్ఞతలు.**



**కైకలూరు జనవరి 30 (వార్తా ప్రభ)** కైకలూరు జూనియర్ సివిల్ కోర్టులో ప్రభుత్వ సహాయక న్యాయవాది (ఏజీపీ)గా న్యాయవాది కనుమూరి రమాదేవి నియామకం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుబోయిన శ్రీనివాసరావు (బిఎస్పార్) హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సోషల్ మీడియా వేదికగా ఆయన ఈ నియామకాన్ని స్వాగతించారు.ఈ సందర్భంగా బిఎస్పార్ మాట్లాడుతూ, బీసీ వర్గానికి చెందిన మహిళా న్యాయవాదిని ప్రభుత్వ సహాయక న్యాయవాదిగా నియమించడం అభినందనీయమని అన్నారు. బీసీ మహిళా శక్తిని గుర్తించి ఆమెకు ఈ బాధ్యత అప్పగించిన మాజీ మంత్రి, కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కనుమూరి రమాదేవి తన న్యాయ పరిజ్ఞానంతో ప్రజలకు న్యాయం అందిస్తూ, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని బిఎస్పార్ ఆకాంక్షించారు.

## ఫైజాన్ కు మహాత్మాగాంధీ నేషనల్ సర్వీస్ అవార్డు



**ఇబ్రహీంపట్నం,జనవరి 29, (వార్తా ప్రభ ప్రతినిధి)**: సూఫీ సేవా సదన్ ట్రస్ట్ నిర్వాహకులు ఫైజాన్ నేషనల్ సర్వీస్ అవార్డు కు ఎంపికయ్యారు. తుఫాన్ వరద ముంపు సమయంలో సూఫీ సేవా ట్రస్ట్ చైర్మన్ సోషల్ వర్కర్ టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఎస్ఎం ఫైజాన్ కు మహాత్మాగాంధీ నేషనల్ సర్వీస్ అవార్డు 2026కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఫైజాన్ మాట్లాడుతూ సూఫీ సేవా సదన్ ట్రస్ట్ ద్వారా గత ఎన్నో ఏళ్ళుగా సంఘ సేవా కార్యక్రమాలు నిర్వహించడం, అభాగ్యులను ఆదుకోవడం ద్వారా పేద ప్రజల జీవితాల్లో ఒక భరోసా నింపుతూ ముందుకు సాగుతున్నామని ఫైజాన్ తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తూ పేదల జీవితాల్లో వెలుగు నింపుతామని ఫైజాన్ పేర్కొన్నాడు. మహాత్మాగాంధీ నేషనల్ సర్వీస్ అవార్డుకు ఎంపిక కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఈ అవార్డు తనకు మరింత సామాజిక బాధ్యతను పెంచిందని ఈ అవార్డు ప్రధానం చేసిన మహాత్మాగాంధీ నేషనల్ సర్వీస్ 2026 వారికి ఫైజాన్ కృతజ్ఞతలు తెలిపారు.

## పుట్టుపల్లి నెర్నూరు లో పశు వైద్య శిబిరాలు



**చేజర్ల జనవరి 30 (వార్తాప్రభ)** మండలంలోని పుట్టుపల్లి మరియు నెర్నూరు గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో పుట్టుపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఇస్మాయిల్ అధ్యక్షతన జీవాలకు మేకలకు మరియు పాడిపశువులకు నట్టల నివారణ మందులను అందించడం జరిగింది.నెర్నూరు గ్రామం నందు నాయకులు అచ్చాల నారాయణరెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా పశువైద్యాధికారి డాక్టర్ పి.రాజేష్ పాడి రైతులకు బహు వార్షిక పశుగ్రాసాల సాగు మరియు పశు బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## వేస్ట్ పిక్కర్ల హక్కులు, అవకాశాలపై అవగాహన యాత్ర

**జండా ఊపి యాత్ర ప్రారంభించిన ఎస్ ఐ సత్యవతి**



**ఇబ్రహీంపట్నం, జనవరి 30(వార్తా ప్రభ ప్రతినిధి)**:దళిత బహుజన్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఇబ్రహీం పట్నం, జి. కొండూరు, పూళ్ళురు, మైలవరం, గొల్లపూడి ఏరియా లలో నివసిస్తున్న వేస్ట్ పిక్కర్లు మరియు హెయిర్ పిక్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్మిక చట్టాలు, అలాగే ప్రభుత్వ సేవలను ఎలా పొందాలనే అంశాలపై మొబైల్ వాన్ ద్వారా అవగాహన యాత్ర ప్రారంభించారు. యాత్రను శుక్రవారం నాడు ఇబ్రాహీంపట్నం ఎస్ ఐ ఎం ఎల్ సత్యవతి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వేస్ట్ పిక్కర్లు మరియు హెయిర్ పిక్కర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండి, వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ జీవన భద్రతను మెరుగుపర్చుకోవాలని సూచించారు. మొబైల్ వాన్ ద్వారా ప్రభుత్వ పథకాలు, ఉంది మున్సిపల్ సేవలు, దరఖాస్తు విధానాలు, అవసరమైన పత్రాలపై వివరాలను కార్మికులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి బి ఆర్ సి ప్రతినిధులు జామి రామదేవి,రమేష్, అనిత, ప్రవల్లిక, ఓఎల్సి టీచర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడే....అసామాన్యుడిగా బాలాజి...

**- వరుస సామాజిక సేవలతో అందర్నీ ఆకట్టుకుంటున్న వీర్నాల...**













**గుడ్లవల్లేరు, జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సామాన్యుడే అసామాన్యుడిగా మారి...నేడు సమాజంలో పేదలను ఉద్ధరించటమే గాక... తనవంతుగా గ్రామాలు, పట్టణాల్లో సేవలను అందిస్తున్నారు. ఆయనే వీర్నాల ఫౌండేషన్ అధినేత వీర్నాల బాలాజి. కొబ్బరికాయల వ్యాపారం చేసే వీర్నాల నాంచారయ్య, ఆదిలక్ష్మి దంపతులకు జన్మించిన బాలాజి బాల్యాన్ని గుడ్లవల్లేరు మండలం గాదేపూడిలో సాగింది. సామాన్యులు మాత్రమే అసామాన్యులుగా మారగలరని నిరూపించి అందరి చూపును తనవైపుకు తిప్పుకున్న బాలాజి సేవా దక్పథంతో ముందుకు వెళ్తూ...ఇపుడు చుట్టుపక్కల గ్రామాల్లో పలువురికి స్ఫూర్తిగా మారి చర్చానీయాంసమయ్యారు. ఏదైనా సాధించాలనే తపన... ఆశ.. ఆశయాలు మనిషిని ముందుకు నడపగలుగుతాయి. అలాంటి ఆశయ సాధనలో పేదరికం, నిరుద్యోగం వంటి అన్నింటినీ అధిగమించి ముందుకు సాగుతున్న మహోన్నత వ్యక్తిత్వం గల వ్యక్తిగా వీర్నాల బాలాజి సేవలు అందిస్తూ...అందరి ప్రశంసలు పొందుతున్నారు. కొబ్బరి కాయల వ్యాపారం చేసే తన తండ్రి నాంచారయ్య ప్రోత్సాహంతో చదువుకి ఉన్న గొప్పతనాన్ని గుర్తించి వీర్నాల బాలాజీ చాలా బాగా చదువుకున్నారు. క్రీడలు, చదువులోనూ ఆయన ముందంజలో దూసుకుపోయేవారు. ఆ క్రమంలోనే 2006 తన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్‌ను హైదరాబాద్‌లోని ఇందు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి పూర్తి చేశారు. చదువుల కోసం ఏమైనా చేయగలను. ఎంత దూరమైనా వెళ్ళగలనన్నట్లుగా ఆయన సంకల్పం ఉండేది. తన మాస్టర్స్ చదువు కోసం 2007లో అమెరికా వెళ్లి మరీ చదువుకున్నారు. యూనివర్సిటీ ఆఫ్ నార్తెర్న్ వర్జీనియా నుండి తన మాస్టర్స్‌ను పూర్తి చేశారు. మాస్టర్స్ తరవాత తను మొదటగా ఒక ఉద్యోగంతో కెరీర్‌ను ప్రారంభించారు. ఉద్యోగం చేస్తున్నారన్న మాటే గానీ అంతకు మించి ఏదో చెయ్యాలన్న ధ్రుడ సంకల్పం ఉండేది. ఎంటరప్రెన్యూర్‌గా మారిన ఆయన తొలిగా ఆప్ లాంబ్ టెక్నాలజీస్ పేరుతో ఒక కొత్త సంస్థను ప్రారంభించారు. 2012 లో కేవలం ఇద్దరు ఉద్యోగస్తులతో మొదలైన అదే సంస్థ ఈ రోజు అంచెలంచెలుగా ఎదుగుతోంది. నక్షత్ర ఐటీ సొల్యూషన్స్ పేరిట భారత దేశంతో పాటు... అమెరికాలో కూడా సేవలను అందిస్తోంది. తనవంటి ఎంతో మందికి తోడ్పాటును ఆయన అందిస్తున్నారు. యువతకు సరైన అవకాశాలను కల్పించిన ఆయన సంస్థలు ఈ రోజు ప్రత్యక్షంగా.. పరోక్షంగా కొన్ని వేల మందికి ఉపాధిని కల్పిస్తున్నాయి.

**పుట్టి...పెరిగిన ప్రాంతాలకు సేవలు...** కేవలం వ్యాపార రంగంలోనే కాదు.. ఆయన పుట్టి పెరిగిన ప్రాంతాలైన మచిలీపట్టణం.. పెడన, గాదేపూడికు తన వంతు సాయంగా ఎన్నో చేసినా ఆయన ఎప్పుడు బయటికి చెప్పుకోలేదు. తన దేశం మీద.. తన వారి మీద ఉన్న ప్రేమను, సేవ చెయ్యాలనే తపనను ఏ రోజూ ఆయన వదులుకోలేదు. ప్రజలకు తన వంతు సాయంగా సేవ చెయ్యాలనే సంకల్పంతో వీర్నాల ఫౌండేషన్ పేరుతో ఎన్నో సేవా కార్యక్రమాలని చేపట్టారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తే వారు అద్భుతాలను చేయగలరని వీర్నాల బాలాజీ నమ్ముతారు. మానవత ధక్పథంతో ఏపీలోని పాఠశాలలకు తరగతి గదులని డిజిటలైజ్ చేయించడానికి అవసరమైన నిధులను అందించి తన విశాల హదయాన్ని చాటుకున్నారు. అంతే కాకుండా పీ4 స్కీంలో భాగంగా 8కుటుంబాలను దత్తత తీసుకుని వారి అవసరాలని తీరుస్తూ వారికి అండగా నిలబడుతున్నారు. గుడివాడలోని గుడెపూడి గ్రామంలో 160కుటుంబాలకు మంచి నీటిని అందించే ఓవర్ హెడ్ ట్యాంకర్‌ను దాదాపు రూ.11లక్షల వ్యయంతో నిర్మించే బహత్తర కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. అలాగే వీర్నాల ఫౌండేషన్ తరఫున మన సంస్కతి సంప్రదాయాలను ఆటల్లోని విలువలను భవిష్యత్ తరాల వారికి అందించాలనే జిజ్ఞాశతో ప్రతి ఏడాది సంక్రాంతి పండగని పునస్కరించుకొని ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వాటిలో స్టెమ్ పేరుతో విద్యార్థులు, పెద్దలు, పిల్లలకు ఇలా ప్రతి వయసు వారికి ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. అంతే కాకుండా ధార్మికమైన కార్యక్రమాలను కూడా చేపట్టారు. ధర్మ రక్షణకై తన వంతు సాయంగా..వారి ఊరు ఐన కోకనారాయణ పాలెంలో ఒక శివాలయ నిర్మాణాన్ని చేపట్టి తనలోని ధార్మిక గుణాన్ని చాటి చెప్పారు. గాదేపూడిలో మినరల్ వాటర్ ప్లాంట్‌తో పాటు విద్యుత్ లైన్లు, వీధి దీపాలకు వెరశి రూ.16లక్షల తన ఫౌండేషన్ సొంత నిధులను ఖర్చు చేశారు బాలాజి. గుడివాడకు చెందిన షేక్ మహమ్మద్ రసూల్ అనే వినికిడి లోపంతో బాధ పడుతున్న పేద బాలుడికి రూ.50వేల ఆర్థిక సహాయం వీర్నాల ఫౌండేషన్ తరఫున అందించారు. ఇలాంటి వారు ఊరికి ఒక్కరు ఉంటే...ఆయా గ్రామాలు అభివద్ధి చెందుతాయని బాలాజీని గ్రామస్తులు అభినందిస్తున్నారు. వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఇన్ని సేవలు చేస్తున్న వీర్నాల బాలాజీ మరిన్ని సేవలు ప్రజలకు అందించాలని ప్రజలు కోరుతున్నారు..

## స్పర్శ లెప్రసీ పై అవగాహన కార్యక్రమం



**చేజర్ల జనవరి 30 (వార్తాప్రభ)** చేజర్ల ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో జనవరి 30.01.2026 నుంచి ఫిబ్రవరి 13.02.2026 వ తేదీ వరకు స్పర్శ లెప్రసీ పై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు డాక్టర్ శ్రీమతి షేక్ మెహతాబ్ మరియు డాక్టర్ టి అంశుధర్ తెలియజేసినారు. అందులో భాగంగా ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.గ్రామాలలో మా ఆరోగ్య సిబ్బంది మీ ఇంటి దగ్గర వచ్చి పరిశీలిస్తారు.కావున మీరు మా ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు.అదే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో స్పర్శ లెప్రసీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## గ్రూప్2 సాధించిన ఉపాధ్యాయురాలు.



**మచిలీపట్నం జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:మచిలీపట్నం నగరపాలక సంస్థ ఇనకుదురుపేట ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సాయి ప్రియ గ్రూపు2 లో విజయం సాధించింది. ఆమె సాధారణ పరిపాలన విభాగం అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా గ్రూప్ 2లో ఎంపికయింది. గ్రూప్-2కు ఎంపికైన ఉపాధ్యాయురాలు కు మచిలీపట్నం ఎంఈఓ దుర్గాప్రసాద్ అభినందనలు తెలియజేశారు. సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయురాలు సాయి ప్రియ గ్రూప్-2 విజయం సాధించటం తో కుటుంబ సభ్యులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు. ఒకవైపు ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం చేస్తూ ఖాళీ సమయంలో గ్రూప్-2కి సంసిద్ధమవుతూ, 2026 గ్రూప్ 2 ఉద్యోగ ఫలితాలలో నాన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా విజయం సాధించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రూప్ 2 లో విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. తన తండ్రి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏపీజే అబ్దుల్ కలాం పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని, ఆయన ప్రోత్సాహంతోనే గ్రూప్-2లో విజయం సాధించానన్నారు. గతంలో 2021 ఏపీపీఎస్సీ గ్రూప్ 4 లో విజయం సాధించి గన్నవరం తాసిల్దార్ ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా, అలానే 2025లో మెగా డీఎస్సీలో ఉపాధ్యాయురాలుగా ఎంపికైనట్లు తెలిపారు. దీనితో మచిలీపట్నం కార్పొరేషన్ పాఠశాల ఉపాధ్యాయులు, మండల ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

## స్థానిక కమిటీలను మరింత బలోపేతం చేయాలి

**నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశంలో వైసిపి నాయకులు**



**ఇబ్రహీంపట్నం, జనవరి 30(వార్తా ప్రభ ప్రతినిధి)**: మైలవరం నియోజకవర్గంలో స్థానిక కమిటీలను బలోపేతం చేయాలని కోరారు వైఎస్ఆర్సిపి నాయకులు. ఇబ్రహీంపట్నంలో వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మాజీమంత్రి మైలవరం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త జోగి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కృష్ణాజిల్లా వైసిపి అధ్యక్షులు పేర్ని నాని, ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అభిమానించే ప్రతి కార్యకర్తకు బాధ్యత కల్పించే విధంగా స్థానిక కమిటీలు ఏర్పాటు చెయ్యాలని పార్టీ అధినేత జగన్ ఆదేశించారన్నారు. 2024 ఎన్నికల్లో ఓటమిపాలైన వైఎస్ఆర్సిపి శ్రేణులు పార్టీకి అండగా ఉన్నారని తెలిపారు. పార్టీ కార్యకర్తలను కూటమి ప్రభుత్వం ఇబ్బందుల పాలు చేస్తున్నప్పటికీ పోరాటం చేస్తున్నారని, తప్పకుండా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్యకర్తలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా జగన్ దృఢ సంకల్పంతో ఉన్నారని తెలిపారు. మాజీ మంత్రి జోగి రమేష్ ను కూటమి ప్రభుత్వం అక్రమ కేసులతో ఇబ్బందులు పాలు చేస్తుందని అన్నారు. జోగి రమేష్ కు మైలవరం నియోజకవర్గంలో జోగి రమేష్ కు ప్రజాదరణ పెరిగి తప్పకుండా వచ్చే ఎన్నికలలో ఆయన విజయ డంకా మోగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక కమిటీలను పూర్తిచేసి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు ఉప్పల వాసు బాబు, వరికూటి అశోక్ బాబు, ముదునూరి ప్రసాద్ రాజు మైలవరం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన విలేజ్ సర్వేయర్.



**మచిలీపట్నం జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నంలో ఏసీబీ అధికారులకు 14వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వాడపాలెం సచివాలయ విలేజ్ సర్వేయర్ సుంకర రాజేష్. మూడు స్థంభాల సెంటర్ లో నడిరోడ్డుపై బహిరంగంగా లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ బీవీ సుబ్బారావు. పెదయాదర గ్రామంలో 3.76 ఎకరాల వ్యవసాయ భూమి సర్వే చేసేందుకు లంచం డిమాండ్ చేశారని, ఈ నేపథ్యంలో లంచం ఇవ్వటం కు ఇష్టపడని మచిలీపట్నం కు చెందిన రవీంద్రనాథ్ అనే బాధితుడి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు దాడి చేసి శుక్రవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామన్న డీఎస్పీ సుబ్బారావు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని ఏసీబీ డీఎస్పీ సుబ్బారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే ఆశీస్సులతో రంగంలోకి పెద్దెల్లి!!

- జనసంద్రమైన తేజస్వి నామినేషన్ ర్యాలీ
- భారీ మెజారిటీయే లక్ష్యం
- అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా 11వ డివిజన్
- మనాలి ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 30 (వార్తాప్రభ ప్రతినిధి)**అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా 11వ డివిజన్ నిలుస్తున్నది అని ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ శుక్రవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో తన నామినేషన్‌ను అధికారికంగా దాఖలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అలాగే వారి సతీమణి మనాలి ఠాకూర్ మార్గదర్శకత్వంలో, డివిజన్ ప్రజల సంపూర్ణ మద్దతుతో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ......ప్రజా సేవయే పరమావధిగా పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ముందుకు సాగుతారని, డివిజన్‌లోని ప్రతి సమస్యను పరిష్కరించి సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే సంక్షేమం సాధ్యమని పేర్కొంటూ, రాబోయే ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తేజస్విని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అభ్యర్థి తేజస్వి ప్రకాష్ కూడా మాట్లాడుతూ..... తనపై నమ్మకముంచి మద్దతు తెలుపుతున్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ నామినేషన్ పర్వానికి డివిజన్ నలుమూలల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు, స్థానిక ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి తేజస్వి ప్రకాష్‌కు సంఘీభావం ప్రకటించారు. ఇరుపక్షాల మధ్య నెలకొన్న ఈ ఐక్యత కాంగ్రెస్ పార్టీ విజయానికి సంకేతమని శ్రేణులు ధీమా వ్యక్తం చేశాయి.

## మహాత్మా గాంధీ కు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులు



**ఇబ్రహీంపట్నం, జనవరి, 30(వార్తా ప్రభ ప్రతినిధి):**జాతిపిత మహాత్మా గాంధీ గాంధీ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ ఆధ్వర్యంలో కొండపల్లి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు బొర్రా కిరణ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅహింస, సత్యం, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహానుభావుడు మహాత్మా గాంధీ అని ఈ సందర్భంగా వ కొనియాడారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ గాంధీజీ చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. నాడు ఆర్ఎస్ఎస్ తో సానుభూతిపరుడుగా నాథూరాం గాడ్సేమహాత్మా గాంధీ గారిని 1948 జనవరి 30వ తేదీన న్యూఢిల్లీలో హత్య చేసిన సంఘటన దేశాన్ని తీవ్రంగా దిగ్భ్రాంతికి గురిచేసింది అని బొర్రా కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమం లో అక్కల ప్రసాద్, చెరుకు ఆనందరావు. పోతురాజు థామస్ పాల్, ఉప్పుతల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## "వార్తా ప్రభ " దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ అలగిరి చిత్రా సుబ్రహ్మణ్యం.



**జవహర్ నగర్, జనవరి,30:(వార్తా ప్రభ)**గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జవహర్ నగర్ "వార్తా ప్రభ " దిన పత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను, జవహర్ నగర్, శాంతినగర్ 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ చేతుల మీదుగా వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కృషిచేసి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు నిలవాలని అన్నారు. వార్తా ప్రభ, దినపత్రిక జవహర్ నగర్, సమస్యలపై వార్తలను నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ, ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. ఈ సందర్భంగా వార్తా ప్రభ,దినపత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్త ప్రభ పాత్రికేయుడు వెంకటేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల కిషోర్ గౌడ్ జన్మదిన వేడుకలు.



**ఎల్బీనగర్/వార్తప్రభ(జనవరి 30):**కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వర రావు, హైదరాబాద్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పాశం అశోక గౌడ్, రాష్ట్ర సేవాదళ్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, పలు కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ ...కష్టపడే వారికీ, పార్టీపై నమ్మకం ఉంచిన వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్ జన్మదిన వేడుకల్లో పలువురు నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వే టూ న్యూస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి వి.బి.రుషీ , కాంగ్రెస్ నాయకులు తిరుమల రెడ్డి, లయన్స్ క్లబ్ నాయకులు లయన్ డాక్టర్ బి. విజయ్ రంగ పాల్గొని కిషోర్ గౌడ్‌కు అభినందనలు తెలియజేశారు.

# గోలివాడ జాతరలో జననేత!!

- నిలువెత్తు బంగారం సమర్పించిన ఎమ్మెల్యే
- రామగుండం అభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు
- వనదేవతల ఆశీస్సులతో ప్రజా క్షేమం
- ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 30 (వార్తాప్రభ ప్రతినిధి)** వనదేవతల ఆశీస్సులతో ప్రజా క్షేమం కోసమే అహర్నిశలు పాటుపడుతున్నామని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం అంతర్గం మండలం గోలివాడ గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరలో స్థానిక శాసనసభ్యులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవార్లను దర్శించుకుని, తన నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, నియోజకవర్గం అలాగే రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగాలని ప్రార్థించారు. జాతరకు విచ్చేసిన భక్తులతో కలిసి సంప్రదాయ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, స్థానిక ప్రజలతో ఎంతో సన్నిహితంగా మమేకమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ వేడుకలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని జాతరను జయప్రదం చేశారు. నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

# జనగళమే బలం.. సేవే లక్ష్యం!!

- కష్టకాలంలో తోడుగా.. పోరాటాల్లో ముందుగా
- గులాబీ జెండా నీడన అభివృద్ధి బాటలో 29వ డివిజన్
- నామినేషన్ వేసిన నిమ్మరాజుల రజిని రవి



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 30 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజల ఆశీస్సులతో 29వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా శుక్రవారం నిమ్మరాజుల రజిని రవి ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... లింగాపూర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ ప్రజల సంపూర్ణ మద్దతు తమకు ఉండాలని ఆకాంక్షించారు. గత అనేక సంవత్సరాలుగా నిరంతరం ప్రజాసేవలో ఉంటూ, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నామని వారు గుర్తు చేశారు. ముఖ్యంగా లింగాపూర్ గ్రామ మున్సిపల్ విలీనాన్ని వ్యతిరేకిస్తూ ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేశామని, ఆపత్కాలమైన కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రతి ఒక్కరికీ అండగా నిలిచామని తెలిపారు. ఉపాధి హామీ కూలీల సమస్యలపై గళమెత్తి వారికి న్యాయం జరిగేలా చూశామని, ప్రజా సమస్యలే ప్రాధాన్యంగా పనిచేస్తున్నామని వివరించారు. రాబోయే ఎన్నికల్లో తమను భారీ మెజారిటీతో గెలిపిస్తే, ప్రజలందరి సహకారంతో 29వ డివిజన్‌ను ఆదర్శవంతమైన అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు హామీ ఇచ్చారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, ప్రజా సేవకే అంకితమయ్యే తమకు ఒక అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా నిమ్మరాజుల రజిని రవి ఓటర్లను అభ్యర్థించారు.

## గద్దర్ 78 వ జయంతి వేడుకలు విజయవంతం చేయండి



**జవహర్ నగర్, జనవరి 30:(వార్తా ప్రభ)**గద్దర్ ఫౌండేషన్ మరియు తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక ప్రపంచ ప్రజా వాగ్గేయకారుడు తాత్విక వేత యుద్ధనౌక గద్దర్ 78 వ జయంతి వేడుకలు 31 జనవరి 2026 శనివారం న రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి గద్దర్ కుమారుడు గుమ్మడి సూర్య కిరణ్ తెలిపారు. ప్రజలు దగ్గర అభిమానులు మేధావులు , రచయితలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గద్దర్ ఫౌండేషన్ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా రవీంద్ర భారతి లో నిర్వహించే కార్యక్రమంలో సాయంత్రం నాలుగు గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. కార్యక్రమానికి ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ తో పాటు రాష్ట్ర మంత్రులు, కవులు కళాకారులు రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు వామపక్ష పార్టీ నాయకులు , దళిత గిరిజన వర్గాల మేధావులు నాయకులు గద్దర్ 78 వ జయంతి వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా గద్దర్ పాటల్లో ఒకటి ప్రముఖమైన సిరిమల్లె చెట్టు కింద లక్ష్మమ్మ పుస్తక సంకల్పాన్ని ఆవిష్కరిస్తామని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్యకిరణ్ తెలిపారు.. ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున 31 జనవరి శనివారం సాయంత్రం రవీంద్ర భారతికి హాజరై నివాళి అర్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు .

## వన దేవతలను దర్శించుకున్న గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు



**కూకట్ పల్లి, జనవరి 30(వార్తాప్రభ):**వెంకటేశ్వర నగర్ డివిజన్ రంగారెడ్డి నగర్ కమాన్ దగ్గర కొలువైన చిన్న మేడారం జాతరను సందర్శించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు సమ్మక్క సారక్కలను పగిడిద్దరాజులను దర్శించుకొని ముక్కులు తీర్చుకోవటం జరిగింది. శుక్రవారం పాపి రెడ్డి నగర్ కమాన్ వద్ద ఉన్న సమ్మక్క సారలమ్మ దర్శనానంతరం గొట్టుముక్కల పెద్ద భాస్కర్ రావు మాట్లాడుతూ శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని సమ్మక్క సారక్కలను మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రమేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల పెద్ద భాస్కర్ గారు ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కూకట్‌పల్లి లో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

**ట్రాఫిక్ సిఐ తిమ్మప్ప**

**కూకట్‌పల్లి,జనవరి30(వార్తాప్రభ):**కూకట్‌పల్లి పరిధిలోని ప్రమాదాలకు గురయ్యే ప్రాంతం వద్ద,కూకట్‌పల్లి బస్ స్టాప్ సమీపంలో రోడ్డు భద్రతపై ప్రజల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం కూకట్పల్లి ట్రాఫిక్ సిఐ తిమ్మప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ గుడ్ సమారిటన్ పథకం గురించి ప్రజలకు వివరించారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు గాయపడిన వారికి వెంటనే సహాయం చేయాల్సిన అవసరం, అలాగే సహాయం చేసిన వారికి గుడ్ సమారిటన్ పథకం ద్వారా అందించే రూ. 5,000/- నగదు బహుమతి మరియు చట్టపరమైన రక్షణ గురించి అవగాహన కల్పించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా ముందుకు వచ్చి ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు విశేషంగా స్పందించారు. కూకట్ పల్లి ట్రాఫిక్ సిబ్బంది,ప్రజలు, వాహన చోదకులు, తదితరులు పాల్గొన్నారు.



## మహాత్ముడి ఆశయాలను కొనసాగించాలి: ఎమ్మెల్యే కసిరెడ్డి.



**హైదరాబాద్/ వార్తప్రభ(జనవరి 30):**జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ఆమనగల్‌లోని గాంధీ విగ్రహానికి కడ్తాల్, ఆమనగల్ మండల నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ శాంతికి గాంధీజీ మార్గదర్శి అని, ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 34వ డివిజన్లో బొడిగే నామినేషన్!!

**హోరెత్తిన నామినేషన్ ర్యాలీ**

**కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి బొడిగే స్వప్న ప్రియ భరత్**

**ప్రజల కష్టాల్లో తోడుంటా.. అభివృద్ధి చేసి చూపిస్తా అని హామీ**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 30 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగరపాలక సంస్థ స్థానిక మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 34వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బొడిగే స్వప్న ప్రియ భరత్ గౌడ్ తన నామినేషన్ పత్రాన్ని భారీ జనసందోహం మధ్య ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో పార్టీ శ్రేణులు, అభిమానులు అలాగే స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జై కాంగ్రెస్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడుతూ.. డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రథమ కర్తవ్యమని, పేద మధ్యతరగతి వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ......బొడిగే స్వప్న ప్రియ నాయకత్వంలో డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, యువతకు అలాగే మహిళలకు ఆమె అండగా నిలుస్తారని పేర్కొన్నారు. అభ్యర్థి భర్త భరత్ గౌడ్ ఇతర అనుచరులు డివిజన్ అంతటా తిరుగుతూ ప్రజల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. డివిజన్ ప్రగతి పథంలో నడవాలంటే కాంగ్రెస్ విజయం అనివార్యమని వారు పిలుపునిచ్చారు. అందరి సహకారంతో 34వ డివిజన్ అభ్యర్థిగా తాను విజయం సాధిస్తానని స్వప్న ప్రియ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా కాంగ్రెస్ నేత "మిర్యాల ప్రీతం"

**దోమల నివారణ కోసం సొంత ఖర్చుతో ఫాగింగ్**



**శేరిలింగంపల్లి,జనవరి 30 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంట బస్తీలో దోమల సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిర్యాల ప్రీతం తమ సొంత నిధులతో దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఉచితంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి బస్తీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ మిర్యాల ప్రీతంకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బస్తీలో దోమల బెడద కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని,ఇటువంటి క్లిష్ట సమయంలో ముందుకొచ్చి ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తుందని బస్తీవాసులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ గౌడ్,పార్వతి,శాంత రాజన్,రోషన్,గౌస్,దాస్, అక్బర్ ఖాన్,అలీ,ఉదయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పై అక్రమ కేసులా...?

**రాజకీయ కక్ష సాధింపు చర్యలంటూ టిఆర్ఎస్ శ్రేణుల తీవ్ర నిరసన.**





**మియాపూర్ శేరిలింగంపల్లి,జనవరి 30 (వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం తీవ్ర నిరసన చేపట్టారు. మియాపూర్ ఆల్విన్ చౌరస్తా జంక్షన్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని కేసీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడం తగదని నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతో కేసీఆర్‌కు ఎలాంటి సంబంధం లేదని,కేవలం రాజకీయ కక్షతోనే నోటీసులు ఇస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా "వద్దు రా నాయన కాంగ్రెస్ పాలన", "రేవంత్ రెడ్డి డౌన్ డౌన్" అంటూ బిఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా,చందానగర్ మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి,వళ్లహరీష ,కలిదిండి రోజా,శ్రీనివాస్ గౌడ్,దారుగుపల్లి నరేష్,రమేష్ గౌడ్,పార్నాంది శ్రీకాంత్,అలాఉద్దీన్ పటేల్,బాబు మోహన్ మల్లేష్,సంగారెడ్డి,రామకృష్ణ గౌడ్,గోపరాజు శ్రీనివాస్,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అకిట్స్ క్యాంపస్ ప్లేస్‌మెంట్లో 75 మంది ఎంపిక




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్. కార్పొరేషన్ పరిధిలోని వేపలగడ్డ నందు కల అబ్దుల్ కలామ్ ఇంజనీరింగ్ కళాశాలో రెండు ప్రఖ్యాత కంపెనీలు, ఎంబెస్ట్ టెక్నోవేషన్,సబ్టల్ ప్రోగ్రామర్లతో కలిసి ఆన్-క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను విజయవంతంగా నిర్వహించారు . ఈ ప్రాంగణ నియామకలలో హెచ్ ఆర్ ప్రతినిధులు కార్తికేయ,శ్రీకాంత్, వారి సంబంధిత బృంద సభ్యులు పాల్గొన్నారు. డ్రైవ్‌లో భాగంగా, రెండు కంపెనీలు మొత్తం 75 మంది విద్యార్థులను ఎంపిక చేసి, విజయవంతమైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్‌లను అందజేశారు. ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ లతో పాటు పలు అంశాలలో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. కళాశాల యాజమాన్యం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నీరు పేద విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రభుత్వ సహకారంతో అందుకు అనుగుణంగా వారికి ట్రైనింగ్ ఇప్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వర రావు, సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ,ప్రిన్సిపాల్ దయాకర్, రమేష్ , శ్రీకాంత్ సైదయ్య, బాబురావు, లక్పతి విభాగాధిపతులు మునీర్ ,రవికిరణ్, వెంకటేశ్వరరావు, వినోద్, సుజాత, కృష్ణమోహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు

## మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేద్దాం..




















**గుడివాడ,జనవరి 30 (వార్తాప్రభ) :** ఆర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోకవరపు సునీల్ కుమార్ అధ్వర్యంలో మహాత్మా గాంధీ 78 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఏలూరు రోడ్డు లోని గాంధీ విగ్రహానికి గోకవరపు సునీల్ ఆధ్వర్యంలో పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ అహింసా విధానంతో కోట్ల మంది దేశ ప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్ర్యం సాధించారన్నారు. గాంధీజీ భోధనలైన సత్యం, అహింస, శాంతి, సేవ అనే సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ నిత్యం పాటించాలి.. స్వదేశీ, మహిళా సాధికారత, గ్రామ స్వరాజ్యం, పేదరిక నిర్మూలన వంటి గాంధీజీ ఆశయాలను నిజం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, బెజవాడ బాజేశ్వరరావు, జవ్వాజి గంగరాజు, కొత్త మురళి మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో.. :** స్వాతంత్ర సమరయోధుడు, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాలను శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాంధీ మండప ప్రాంగణంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు కమిటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేష్, ఈవో వాసు లు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ఎన్నో పోరాటాలు సాగించారన్నారు. ప్రధానంగా సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి తెలుగు మహిళ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, ధర్మకర్తల కమిటీ సభ్యులు కమిటీ సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని తదితరులు పాల్గొన్నారు.

**ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ వారీ ఆధ్వర్యంలో.. :** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఎం. దీవెన సెక్రటరీ వ. ప్రతిమ, ట్రెజరర్ ఎం. కృష్ణ కుమారి, 204 జిల్లా గవర్నర్ ఈశ్వర్ వెంకటేశ్వరావు, జిల్లా ట్రెజరర్ శివ రామకృష్ణ, మెప్మా సిఎంఎం బసవేశ్వరరావు, సిఓ లు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు ఎ. దీవెన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన పోరాటాన్ని కొనియాడారు. గాంధీజీ చూపిన అహింసా వాదాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆమె సూచించారు.

**వాసవి జాగృతి క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో.. :** స్థానిక కాకర్ల వీధి ఓల్డ్ టౌన్ పాఠశాల నందు మహాత్మా గాంధీ గారి వర్ధంతిని పురస్కరించుకొని పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూలు వద్ద చిరు వ్యాపారస్తురాలికి దుప్పటి 5కెజీల బియ్యం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు డిస్టిక్ కోఆర్డినేటర్ గాదె మోహన్ బాబు క్లబ్ సభ్యులు బచ్చు ఉమామహేశ్వరరావు కురిచేటి చిరంజీవి స్కూల్ ప్రిన్సిపల్ డేనియల్ మరియు టీచర్స్ పాల్గొన్నారు.

**మానవతా గుడివాడ వారీ ఆధ్వర్యంలో.. :** శుక్రవారం ఏలూరు రోడ్డు లో కల మహాత్మాగాంధీ గారి విగ్రహానికి పూలమాలలతో, జాతిపిత వర్ధంతి సందర్భంగా మానవతా కార్యవర్గసభ్యులు, మానవతాసభ్యులు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడివాడ మానవతాశాఖ అధ్యక్షులు దండమూడి సీతారామ స్వామి, చైర్మన్ పినమనేని వేణుగోపాలరావు, కార్యదర్శి నందమూరి పద్మజ, కోశాధికారి బచ్చు రాధాకృష్ణలు గాంధీ గారి స్వాతంత్ర్య పోరాటం గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గుళ్ళపల్లి శైలజ, బ్రహ్మయ్య, డైరెక్టర్ పిన్నమనేని రామచంద్రరావు, ఇతర మానవతాసభ్యులు పాల్గొన్నారు.

**తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. :** స్థానిక మార్కెట్ దగ్గర గాంధీ మండపంలో జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి ఆధ్వర్యంలో సభ్యులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర స్వామి దేవస్థానం ఈ. ఓ. యార్లగడ్డ వాసు, చైర్మన్ సాయన రాజేష్, వాకర్స్ సంఘం పెద్దలు దండమూడి సీతారామ స్వామి, మెరుగుమాల బ్రహ్మయ్య, పంచుమర్తి శ్రీనివాస్, బచ్చు రాధాకృష్ణ, లోయ వాసు, యార్లగడ్డ సాంబశివరావు, కాగిత సుబ్రహ్మణ్యం, నారాయణ, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

**వాసవి క్లబ్ వనిత విదర్భపురి వారీ అధ్వర్యంలో.. :** గాంధీ గారి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మెయిన్ రోడ్ లో గల ఎస్ పి ఎస్ స్కూల్ నందు గాంధీ గారి విగ్రహానికి వాసవి క్లబ్ వనిత విదర్భపురి సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఏ విధంగా మనకి స్వాతంత్ర్యం తీసుకువచ్చారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత విదర్భపురి ప్రెసిడెంట్ వేముల అనసూయ సెక్రటరీ దివ్వెల ఉష ట్రెజరర్ పెనుగొండ ఝాన్సీ లక్ష్మి స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**మానవత, కలిదిండి శాఖ వారి ఆధ్వర్యంలో.. :** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కలిదిండి -హైస్కూల్ నందు గల గాంధీ గారి విగ్రహానికి మరియు దేశనాయకుల విగ్రహాలకు మానవత కలిదిండి శాఖ అధ్యక్షుడు నూకల శ్యామలరావు గుప్తా పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ముత్తా అనసూయ కి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5000/- లు ఆర్థిక సహాయం చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ గోదావరి సత్యనారాయణ, డైరెక్టర్ మారుబోయిన రత్నా రావు, సభ్యులు చక్కా జగన్మోహన రావు, సుబ్రహ్మణ్యం, మావులూరి బాబురావు, బోయిన రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పర్శ కార్యక్రమంపై అవగాహన ప్రదర్శన



**తిరువూరు టౌన్,జనవరి 30 (వార్తాప్రభ) :** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందికి లెప్రసి సర్వే పై శిక్షణ, 'స్పర్శ' కార్యక్రమంపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. కుష్టు వ్యాధి పై ప్రజల్లో విస్తృతంగా అవగాహన పెంచడం, కుష్టు వ్యాధిపై అపోహలను తొలగించడం, వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి చికిత్స అందించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వైద్యరికారిణి డాక్టర్ రేష్మా బేగం తెలిపారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు కార్యక్రమం కొనసాగుతుందని వైద్యాధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కే రవి, హెల్త్ విజిటర్ శ్యామల, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హంసలదీవి వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవాలు ప్రారంభం



**కోడూరు,జనవరి 30 (వార్తాప్రభ) :** హంసలదీవి లోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణ ఉత్సవాలకు రంగం సిద్ధమైంది. నేటి నుండి ఫిబ్రవరి 2 వరకు 4 రోజుల పాటు ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మాధికారి సుబ్రహ్మణ్య అవధాని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజైన శుక్రవారం స్వామిని పెళ్లికుమారుడిని చేసే ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. 31న స్వామి కళ్యాణ మహోత్సవం, ఫిబ్రవరి 1న రథోత్సవం, 2న వసంతోత్సవంతో ఈ వేడుకలు ముగియనున్నాయి.

## లోక కల్యాణార్థం మహారుద్ర సహస్రచండీ మహాయాగం

### -పాల్గొన్న ఈటల రాజేందర్, కార్పొరేటర్లు



**ఎల్బీనగర్,జనవరి 30 (వార్తాప్రభ) :** లోక కల్యాణం, దేశ--రాష్ట్ర ప్రజల శాంతి సౌభాగ్యాల కోసం శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో, జగన్మాత సేవలో శ్రీ మెల్లూరి నవీన్ శర్మ నిర్వహణలో రాగన్న గూడలో జరిగిన మహారుద్ర సహిత సహస్రచండీ మహాయాగంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, బి.ఎన్. రెడ్డి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మహాయాగం శుభప్రదమని, జగన్మాత ఆశీస్సులతో దేశం, రాష్ట్రం శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి ఈ మహాయాగం ప్రజల జీవితాల్లో శుభఫలితాలు తీసుకురావాలని కోరుతూ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల అభ్యున్నతి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**కృత్తివెన్ను,జనవరి 30 (వార్తాప్రభ) :** గ్రామాల అభ్యున్నతి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే 420.00 లక్షల నిధులతో కృత్తివెన్ను మండలం పోడు గ్రామం నుండి చిన గొల్లపాలెం వెళ్లే రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీతికి నిజాయితీకి నిలువెత్తు మనిషి ముందుచూపు ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అదేవిధంగా గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి దేశానికి వీరి అవసరం ఎంతో ఉందన్నారు. ప్రతినిత్యం ప్రజల బాగు కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల హామీలు అన్నిటిని నిలబెట్టుకోవడం జరుగుతుందన్నారు. విద్యాభివృద్ధి సమాజ రాష్ట్ర అభివృద్ధికి పునాది అని నమ్మి నారా లోకేష్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధ్యాయ నియామకాల్లో చేపట్టి, పాఠశాలల అభివృద్ధి కేజీబీవీ లలో నాణ్యమైన వసతి ఆహారం అందించడం వంటి చర్యలు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నాగిడి చెన్నకేశవరావు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసిరావు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కూనసాని చిన్న ప్రధాన కార్యదర్శియాదం రెడ్డి కొండ దేవస్థాన చైర్మన్ చేకూరి వెంకటరావు డిసి చైర్మన్ నెక్కంటి భాస్కరరావు డీసీ వైస్ చైర్మన్ బొర్రా ఏడుకొండలు కొమ్మల్లాపూడి నీటి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ అగ్నికుల క్షత్రియ డెవలప్మెంట్ డైరెక్టర్ తిరుమల శెట్టి చంద్ర మౌళి అంగర రంగనాథ్ సర్పంచ్ లు ప్రదీప్ సునీల్ బస్వని బంగా రాజు సురగానీ బ్రహ్మం పాలపర్తి ప్రకాష్ వేముల హరిబాబు బొర్రా మురళి తమ్ము మురళికుటమి నాయుకులు తదితరులు పాల్గొన్నారు

## ఏపీ సూపర్‌కప్‌లో పృథ్వీ హ్యాట్రిక్ షో

### -ఉత్కంఠభరిత పోరులో గోదావరి ఎఫ్‌సీకి విజయం




**అనంతపురం,జనవరి 30 (వార్తాప్రభ) :** ఏపీ సూపర్‌కప్ ఫుట్‌బాల్ టోర్నీలో గోదావరి ఎఫ్‌సీ ఫార్వర్డ్ పృథ్వీ అద్భుత ప్రదర్శనతో మెరిశాడు. ఆర్‌డిటీ స్టేడియం, అనంతపురంలో కొల్లేరు ఎఫ్‌సీతో జరిగిన మ్యాచ్‌లో పృథ్వీ హ్యాట్రిక్ సాధించి గోదావరి ఎఫ్‌సీకి 3--2 తేడాతో ఉత్కంఠభరిత విజయాన్ని అందించాడు. మ్యాచ్ ఆరంభంలోనే 5వ నిమిషంలో గోల్‌తో స్కోరు ప్రారంభించిన పృథ్వీ, 40వ నిమిషంలో మరో గోల్ చేసి జట్టును ఆధిక్యంలో నిలిపాడు. అనంతరం 45వ నిమిషంలో అద్భుతమైన వ్యక్తిగత నైపుణ్యంతో చేసిన సోలో గోల్‌తో హ్యాట్రిక్ పూర్తి చేశాడు. ఈ గోల్ టోర్నీలోనే అత్యుత్తమ గోల్స్‌లో ఒకటిగా నిలిచింది. ఈ విజయంతో గోదావరి ఎఫ్‌సీ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేరుకుంది. రౌండ్-రాబిన్ లీగ్‌లో ఇంకా నాలుగు మ్యాచ్‌లు మిగిలి ఉండటంతో, డిఫెండింగ్ ఛాంపియన్షైన గోదావరి ఎఫ్‌సీ వరుసగా రెండోసారి టైటిల్ సాధించే దిశగా బలమైన పోటీదారుగా నిలిచింది. దేశంలోనే భారీ బహుమతి మొత్తం కలిగిన ఫుట్‌బాల్ టోర్నీల్లో ఏపీ సూపర్‌కప్ ఒకటి. మొత్తం ?10 లక్షల ప్రైజ్‌మనీతో నిర్వహిస్తున్న ఈ టోర్నీలో కోరమండల్, కొల్లేరు, పెన్నా, గోదావరి, విశాఖ, వంశధారా, నల్లమల, తుంగభద్ర అనే ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయి. ప్రతి జట్టు ఆంధ్రప్రదేశ్‌లోని ఒక ప్రాంతాన్ని ప్రతినిధ్యం వహిస్తోంది. ఈ టోర్నీ రౌండ్-రాబిన్ పద్ధతిలో జరుగుతుండగా, ఫైనల్ మ్యాచ్ ఫిబ్రవరి 4న జరగనుంది. అన్ని మ్యాచ్‌లను యూట్యూబ్ లో " ఏపీ సూపర్ కప్ 2026 -- ఏపీఎఫ్ఏ బిఆఫీసియల్" ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం వీక్షించవచ్చు.

## వివిధ పాఠశాలలు సందర్శించిన డీఈవో చంద్రకళ



**పెనుగంచిప్రోలు, జనవరి 30 (వార్తాప్రభ) :** పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి నూరు రోజుల కార్యక్రమం వినియోగించుకొని ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి ఎల్. చంద్రకళ అన్నారు. శుక్రవారం నాడు ఆమె పెనుగంచిప్రోలు మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసనాన్ని పరిశీలించారు. పెనుగంచిప్రోలు కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ హై స్కూల్లో మధ్యాహ్న భోజనం అమలును పరిశీలించారు. ముండ్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధన చేస్తున్న తీరును, కొండపాడు మెయిన్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నోట్స్, అభ్యసన సామర్థ్యాలు పరిశీలించి సలహాలు, సూచనలు ఇచ్చారు. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాలు తక్కువగా ఉన్న పాఠశాలల నిరంతర పరిశీలన జరుగుతుందని, ఈ విద్యా సంవత్సరం జిల్లాను రాష్ట్రంలో ఉన్నత స్థాయిలో ఉంచడానికి అందరం కలిసి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందిగామ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి యు. గురునాథం , పెనుగంచిప్రోలు ఎంఈఓ 1 వెంకయ్య, ప్రధానోపాధ్యాయులు నక్క బాబురావు, కె జలజ, వేల్పుల సుందర్రావు తదితరులు పాల్గొన్నారు...

## కృష్ణా సంకల్పం



**గుడివాడ,జనవరి 30 (వార్తాప్రభ) :** "సంకల్పం" హాస్టల్ విద్యార్థుల శ్రేయస్సుకు మా వంతు కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ ప్రేరణతో, జిల్లా అధికారుల సహాయ సహకారాలతో గుడివాడ లోని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం నెం : 2 మరియు సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహము లలో విద్యార్థినుల సౌకర్యార్థం ఇన్సినిరేటర్స్ అందజేసి వీటిని ఇన్స్టాల్ చేసి ఉపయోగించటమైనది. ఈ కార్యక్రమంలో గుడివాడ టౌన్ మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, వసతి గృహ సంక్షేమ అధికారులు ఏ. పద్మశ్రీ మరియు ఎం. లలితా లు పాల్గున్నారు.

## మానవతా గుడివాడ వారీ అధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ క్లాసుల నిర్వహణ..



**గుడివాడ,జనవరి 30 (వార్తాప్రభ) :** శుక్రవారం మధ్యాహ్నం స్థానిక పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల లో కెరీర్ గైడెన్స్ క్లాసులు నిర్వహించడం జరిగింది. ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతుల్లో ప్రధమ, ద్వితీయ బహుమతులుగా 500, 300 రూపాయల నగదు, సర్టిఫికెట్లు, మెమెంటోలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ డైరెక్టర్, మరియు గుడివాడ మానవతాశాఖ అధ్యక్షులు దండమూడి సీతారామ స్వామి, ఉమ్మడి క్రిష్ణాజిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి, గుడివాడ మానవతాశాఖ కార్యదర్శి నందమూరి పద్మజ, కోశాధికారి బచ్చు రాధాకృష్ణ, మానవతా సభ్యులు బ్రహ్మయ్య లు విద్యార్థినీ విద్యార్థులకు చదువు, క్రమశిక్షణ, కాలం విలువల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మానవతాసభ్యులు శైలజ, కోన రామారావు, పాఠశాల సిబ్బంది, సభ్యులు సూరపనేని రాజగోపాలరావులు పాల్గొన్నారు.

# బాపూజీ మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం...

## –జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ,ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్...



**పెనుగంచిప్రోలు,జనవరి 30 (వార్తాప్రభ) :** అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించేందుకు మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ చేసిన శాంతియుక్త పోరాటం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని, ఆయన చూపిన మార్గంలో పయనించి గ్రామాల అభివృద్ధి రాష్ట్ర దేశాభివృద్ధిలో భాగస్వాములమవుదామని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పిలుపు నిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పెనుగంచిపోలులో జరిగిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధికారులతో కలిసి పూజ్య బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతి సమగ్రత, సమైక్యతకు బాపూజీ అనుసరించిన శాంతియుక్త మార్గం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. అహింసాయుత మార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడు మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవితం అహింస, సత్యాగ్రహం, స్వదేశీ, సర్వోదయం వంటి సూత్రాలతో నిండినదని మహాత్ముని ఆదర్శాలు ఇప్పటికీ ప్రపంచానికి శాంతి, సమానత్వం మార్గాన్ని చూపుతున్నాయన్నారు. ఆయన మార్గమే దేశ భవిష్యత్తుకు శిరోధార్యంగా నిలుస్తోందన్నారు. శాంతి, సత్యాగ్రహాల మార్గంలో గాంధీజీ బ్రిటిష్ వారిని ఎదిరించి, ప్రజలను సంఘటితం చేసి స్వరాజ్యం సాధించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన అహింసా సిద్ధాంతం దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఎందరో పోరాట యోధులకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు. కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో బాలకృష్ణ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి హనుమంతరావు, డిఇవో చంద్రకళ, ఐసిడిఎస్ పిడి రుక్సాన సుల్తానా బేగం స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు...

# పశు వైద్య శిబిరాలను పశు పోషకులు సద్వినియోగించుకోవాలి

## -కుంటముక్కల పశు వైద్యశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన లంక నాగేశ్వరరావు





**జి.కొండూరు(కుంటముక్కల),జనవరి 30 (వార్తాప్రభ) :** పశు వైద్య శిబిరాల ను పశు పోషకులు సద్వినియోగించుకోవాలని టీడీపీ జి.కొండూరు మండల ప్రధాన కార్యదర్శి లంక నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని కుంటముక్కల గ్రామ పశు వైద్యశాలలో శుక్రవారం మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం జరిగింది.ఈ శిబిరాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన లంక నాగేశ్వరరావు, కుంటముక్కల పిఎసిఎస్ చైర్మన్ సుఖవాసి శ్రీహరి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పశువులకు సంక్రమించే వ్యాధుల పట్ల పశు పోషలకు అవగాహన ఉండాలని తెలిపారు.పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. పశువులకు సంక్రమిం చే వ్యాధులు, వాటి నివారణకు తీసుకో వలసిన జాగ్రత్తల గురించి పశు వైద్యాధికారి శ్రీకాంత్ అవగాహన కల్పించారు.అనంతరం పశు పోషకులకు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జయలక్ష్మి,కమ్మవరపు వెంకటేశ్వర రావు,గోళ్ళ శ్రీనివాసరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాంక్షిత బ్లాక్ సూచికలలో నూరు శాతం ఫలితాలను సాధించాలి...

- పెనుగంచిప్రోలును ఆదర్శ మండలంగా నిలుపుద్దాం...
- జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ....ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య....




**పెనుగంచిప్రోలు,జనవరి 30 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పెనుగంచిప్రోలు ఆకాంక్షిత మండలం ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడంలో అధికారుల సమిష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.పెనుగంచిప్రోలు మండల కేంద్రంలోని తం బరేణి ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ముఖ్య అతిధిగా హాజరై ఆకాంక్షిత బ్లాక్ ల సూచికల అభివృద్ధిని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్పైన్ బ్లాక్లుగా ఉన్న ఇబ్రహీంపట్నం పెనుగంచిప్రోలు పనితీరు గతం కంటే ఎంతో మెరుగుపడిందన్నారు. రెండు మండలాలలో గర్భిణీల రిజిస్ట్రేషన్– వైద్య సేవలు, హైపర్ టెన్షన్ స్క్రీనింగ్, దయాబెటిస్ స్క్రీనింగ్, గర్భిణీలకు పోషకాహారం, భూసార పరీక్ష కార్డుల జారీ, స్వయం సహాయక సంఘాల రివాల్వింగ్ ఫండ్ వంటి సూచకలల్లో 100 శాతం ఫలితాలు సాధించి నీతి ఆయోగ్ నుండి బంగారు పతకాలను సాధించడం అభినందనీయమన్నారు. సబ్కీ సాథ్, సబీకా వికాస్, సబీకా విశ్వాస్ సబీకా ప్రయాస్ మంత్రంతో గౌరవ ప్రధానమంత్రి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషిచేస్తున్నారన్నారు. గర్భిణీల రిజిస్ట్రేషన్– వైద్య సేవలు, హైపర్ టెన్షన్ స్క్రీనింగ్, దయాబెటిస్ స్క్రీనింగ్, గర్భిణీలకు పోషకాహారం, భూసార పరీక్ష కార్డుల జారీ, స్వయం సహాయక సంఘాల రివాల్వింగ్ ఫండ్ సూచికల్లో మండలాని ముందు ఉంచడంలో అధికారుల మధ్య సమన్వయం, నిబద్ధతకు కారణమన్నారు. వికసిత్ భారత్ ఏ 2047 దిశగా చేస్తున్న కృషిలో ప్రారంభించిన ఆకాంక్షిత జిల్లాలు, ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమాలు విజయవంతమవుతున్నాయన్నారు. స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దామని మహిళలు తయారు చేస్తున్న ద్వాకా ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలోనూ కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్సీ) ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆకాంక్షిత జిల్లాలు, ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం విజయవంతమైందనడానికి జిల్లా కలెక్టర్ నిరంతర పర్యవేక్షణకు నిదర్శనం అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆరు సంవత్సరాల వంకు చదివిన పిల్లలు శక్తివంతులుగా ఉంటారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమాత్రా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు చేసుకుంటూ వెళుతున్నారని ముఖ్యమంత్రిని మనమంతా ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి వైపు ప్రయాణం చేయాలని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె. బాలకృష్ణ, తహశీల్దార్ శాంతిలక్ష్మీ, ఎంపిడివో జి. శ్రీను, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా పశుసంవత్ధక శాఖ హనుమంతరావు, రాష్ట్ర ఎంపిపి ల సంఘం అధ్యక్షులు మార్కాపూడి గాంధి, వై స్ ఎం పిపి గింజుపల్లి వాసు, ఈఓ సిద్ధారెడ్డి, వివిధ ప్రభుత్వం శాఖ ల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని కారణంగా డ్రైనేజీ నిర్మాణం పూర్తవ్వకుండానే కూలిపోయిన గోడ

- అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పాటు కాంట్రాక్టరు నిర్లక్ష్యంతో ప్రజాధనం దుర్వినియోగం
- కనీసం 10 రోజులు కూడా గడవకముందే డ్రైనేజీ గోడ కూలిపోవడంతో వ్యక్తం అవుతున్న విమర్శలు






**నూజివీడు,జనవరి 30 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణంలోని 13వ వార్డు, బాపూనగర్ కు వెళ్లే ప్రధాన రహదారిలో రామకృష్ణ సేవా సమితి ఎదురుగా డ్రైనేజీ పనులు చేపట్టారు. రూ. 10 లక్షల రూపాయల వ్యయంతో పెనమలూరుకు చెందిన ఒక కాంట్రాక్టర్ గత వారం రోజులుగా రెండు వైపులా డ్రైనేజీ గోడ నిర్మాణం చేస్తుండగా నేడు ఒకపక్క ఒక్కసారిగా గోడ కుప్ప కూలిపోయింది. ముక్కల ముక్కలుగా విరిగిపడిపోవటంతో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. లోపం ఎవరిలో ఉందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్థానికులు మాత్రం అసలు తప్పు కాంట్రాక్టర్ దా, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పాటు పనుల్లో నాణ్యత లోపించిందా అన్న విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఒక నిర్మాణం జరిగితే దాదాపు 20 నుండి 30 సంవత్సరాలు ఉండాల్సింది పోయి, కడుతున్న సమయంలోనే డ్రైనేజ్ గోడ కుప్ప కూలిపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**గిరి వరలక్ష్మి, మాజీ కౌన్సిలర్, నూజివీడు మున్సిపాలిటీ:** నూజివీడు పట్టణంలోని 13వ వార్డు, బాపూనగర్ లో సుమారు రూ. 10 లక్షల రూపాయల వ్యయంతో 40 మీటర్ల మేర నిర్మాణం జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణం గత 10 రోజులుగా జరుగుతోంది. డ్రైనేజీ గోడలు నిర్మాణం పూర్తి కాకుండానే ఒక వైపు 30 మీటర్ల వంకు కూలిపోయింది. మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పాటు పనుల్లో నాణ్యత లేకపోవడంతో డ్రైనేజీ గోడ కూలిపోయింది. నూజివీడు మున్సిపాలిటీలో జరుగున్న అన్ని పనుల్లో నాణ్యత లేదు. సరైన కాంట్రాక్టర్లు కూడా లేకపోవడంతో ఇలా జరుగుతోంది. మంత్రి పార్థసారథి, అధికారులు నాణ్యత లేని పనులు జరక్కుండా చర్యలు తీసుకోవాలి.

# మహాత్మా గాంధీ వర్ధంతి



**పోదూరు,జనవరి 30 (వార్తాప్రభ) :** సత్యం, శాంతి, అహింసా పథమే ఆయుధంగా చరిత్రపై చెరగని ముద్ర వేసిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని సూర్య కుమార్ అన్నారు. పోదూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ముందుగా గాంధీజీ చిత్రపటానికి యస్ యం సి చైర్మన్ బొంతు వీరాంజనేయులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సూర్య కుమార్ తయారు చేసిన బాపు... తొలి చూపు ఆల్బమ్ ని, గాంధీ స్మారక స్టాంపులు,నాణెములను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సూర్య కుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాట సమయంలో భారతీయులందరినీ ఏకతాటిపైకి తెచ్చి అహింసా మార్గంలో స్వాతంత్ర్య సిద్ధింపజేసిన మహోన్నతుడు, దేశభక్తుడు గాంధీ మహాత్ముడని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ మట్టా నాగరాజు, అంగన్వాడీ టీచర్ వేంద్ర గజలక్ష్మి, విద్యార్థులు పాల్గొని నివాళులు అర్పించారు.

# బంగారు మంగళ సూత్రాల బహూకరణ....



**గుడ్లవల్లేరు,జనవరి 30 (వార్తాప్రభ) :** రెండో అన్నవరంగా ప్రసిద్ధి గాంచిన గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి 73వ బ్రహ్మోత్సవాల్లో గుడ్లవల్లేరు ఎస్ఎస్ బేకరీ అధినేతలు వీరనాగుల నాగరాజు, చాముండేశ్వరీ కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారికి బంగారు మంగళ సూత్రాలతో పాటు పట్టు వస్త్రాలను స్వామివార్లకు సమర్పించారు. ఈ సూత్రాలు రూ.20వేల విలువ చేస్తాయని ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, ఆలయ చైర్మన్ కొప్పురావూరి రవి, ధర్మకర్తలు మురాల నరేష్, బాకీ నారాయణస్వామి పేర్కొన్నారు.

# వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



**నూజివీడు,జనవరి 30 (వార్తాప్రభ) :** నూజివీడు డిఎస్పి కె వి వి ఎన్ వి ప్రసాద్ యొక్క ఆదేశాల పై నూజివీడు రూరల్ సిఐ కె రామకృష్ణ ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ తమ సిబ్బందితో కలిసి ఆగిరిపల్లి మండలం గ్రామ పరిధిలో విస్తృతమైన విజిబుల్ పోలీసింగ్, హెల్మెట్, సైబర్ నేరాలకు డయల్ 112 పై మరియు హెల్మెట్ అవగాహనను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణా పాయం నుండి రక్షణ పొందవచ్చని ఆయన తెలిపారు. అలాగే, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపరాదని హితవు పలికారు. “వేగం వద్దు ప్రాణం ముద్దు” అనే నినాదాన్ని గుర్తుంచు కోవాలని ఆయన కోరారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో మేలని ఆయన అన్నారు. విజిబుల్ పోలీసింగ్ సందర్భంగా ప్రజలకు సైబర్ క్రైమ్ పై జాగ్రత్తలను సైబర్ నేరగాళ్లకు అవకాశాలు ఇవ్వకుండా మీ యొక్క డబ్బులు కాపాడుకోవాలని ఎవ్వరైనా సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930 కు సమాచారం అందించాలని సమాచారం అందించిన ఎడల వారు సహాయ సహకారాలు అందిస్తారని, అత్యవసర సమయాల లో ప్రజలు డయల్ 112 కు సమాచారం అందించి పోలీసు వారి యొక్క సహాయాన్ని పొందవచ్చునని విషయాలపై అవగాహనను కల్పించినారు. మైనర్ల కు వాహనాలు ఇవ్వడం వల్ల కలిగే నష్టాలను వారికి వివరించి ఎవ్వరైనా మైనర్ లకు ద్విచక్ర వాహనం ఇస్తే వారి రక్త బంధువులపై కూడా చర్యలు తీసుకుంటామని, ఈ విజిబుల్ పోలీసింగ్ మరియు అవగాహన కార్యక్రమం ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించ డానికి మరియు నేరాలను నివారించ డానికి దోహదం చేస్తుందని ఇన్స్పెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహ నాలు నడిపే సమయాలలో మీ కుటుంబ సభ్యులు మీపై ఆధారపడి ఉన్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలని సురక్షితమైనటు వంటి ప్రయాణాన్ని చేసి సురక్షితముగా గమ్యస్థానాలకు చేరాలని నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ వాహనదారులకు తెలియ చేసినారు.

# కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ఖాళీ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

**నూజివీడు,జనవరి 30 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేయుటకు ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. పోస్టుల వివరాలు టైపిస్ట్, అసిస్టెంట్ పోస్టులు మూడు ఉండగా, ఏదైనా డిగ్రీ విద్యార్హతతో పాటు ఇంగ్లీష్ టైప్ రైటింగ్ లో హయ్యర్ కంప్యూటర్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి. వయోపరిమితి మాత్రం ప్రస్తుతం అమలులో ఉన్న ప్రభుత్వ నిబంధనల మేరకు ఉంటాయి. అదేవిధంగా ఆఫీస్ సభార్డినేట్ పోస్టులు 3 ఖాళీల భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు అర్హతలు 7వ తరగతి ఉత్తీర్ణత కాగా, ఉన్నత విద్యార్హతలు ఉన్నవారు మాత్రం అనర్హులు. వయోపరిమితి మాత్రం ప్రస్తుతం అమలులో ఉన్న ప్రభుత్వ నిబంధనల మేరకు ఉంటాయి. ఇతర వివరాలకు, సంబంధిత నోటిఫికేషన్, అప్లికేషన్ కొరకు కృష్ణా జిల్లా కోర్టు వెబ్ సైట్ లో చూడగలరు. అప్లికేషన్లు సమర్పించడానికి గడువు ఫిబ్రవరి 17వ తేదీగా కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మచిలీపట్నం వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కూటమి నాయకులు




**నూజివీడు,జనవరి 30 (వార్తాప్రభ) :** జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కూటమి నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ “సత్యం, అహింస, సమానత్వం అనే మహత్తర విలువలను ప్రాణాలకంటే గొప్పగా భావించిన గాంధీజీ బోధనలు యుగయుగాల పాటు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. దేశ స్వాతంత్ర్యానికి మాత్రమే కాదు, సమాజ నిర్మాణానికి కూడా ఆయన చూపిన మార్గం నేటికీ ఆదర్శప్రాయమైంది” అని అన్నారు. అలాగే మహాత్మ గాంధీ బోధనలు, సిద్ధాంతాలు, ఆయన చూపిన అహింసా మార్గాన్ని ప్రజలకు చేరువ చేయడానికి మనమంతా కృషి చేయాలన్నారు.బ్రిటీష్ వారి పరిపాలనలో దుర్భర జీవితం అనుభవిస్తున్న భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం అందించడానికి గాంధీజీ అహించా మార్గం ఎంచుకుని మనకు స్వాతంత్ర్యం అందించారని గుర్తుచేశారు. ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్త్ర బహిష్కరణ, క్విట్ ఇండియా ఉద్యమం, ఇలా ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించి బ్రిటిష్ వారి పరిపాలన నుండి విముక్తి చేసి భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చి మన దేశాన్ని మనం పరిపాలించుకోవడానికి తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప వ్యక్తి మన గాంధీ అన్నారు. ఆయన యొక్క ఆలోసనలు, ఆశయాలు,త్యాగాలు గుర్తు చేసుకొని భావితరాలకు తెలియజేయాలన్నారు. ఆయన ఆశయాలు,ఆలోసనలో మనమంతా నడవడమే ఆయనకు మనఅర్పించే ఘన నివాళులు అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతి



**మైలవరం,జనవరి 30 (వార్తాప్రభ) :** మైలవరం మండలం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి ని మైలవరం పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మండలం ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు భయన శ్రీనివాసరావు, సెక్రటరీ కాజా మహేష్, మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్, జిల్లా ఆర్య వైశ్య సంఘం మాజీ అధ్యక్షులు జూలకంటి ప్రసాద్, మైలవరం మండలం ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కేతేపల్లి సూరిబాబు తదితరులు పట్టణంలోని నూజివీడు రోడ్ లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ఎన్నో పోరాటాలు సాగించారన్నారు. ప్రధానంగా సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నుంచి చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ అమలు స్పష్టం చేసిన ఎమ్మెల్యే కాగిత



**పెడన,జనవరి 30 (వార్తాప్రభ) :** చేనేత పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. పెడన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ 200 యూనిట్స్ ఏప్రిల్ 1నుండి అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో త్రిఫ్ట్ ఫండ్ బకాయిలు రూ.88 లక్షలు విడుదల చేసిందని అన్నారు అలాగే చేనేత సహకార సంఘాలకు మిగిలిన బకాయిలు విడుదలకు మంత్రి సవిత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారని కాగిత కృష్ణప్రసాద్ అన్నారు.. జిల్లాలో ఉచిత విద్యుత్ పథకం కింద సుమారు 4200 మంది చేనేత కార్మికులు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు గత ప్రభుత్వం చేనేత పరిశ్రమ ను పూర్తి నిర్లక్ష్యం చేయడం వలన పరిశ్రమ అభివృద్ధి చెందక కార్మికులు అనేక కష్టాలు పడుతున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం చేనేత పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని అన్నారు

# వనస్థలిపురం షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ట్రాఫిక్

## –డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చర్యలు



**ఎల్బీనగర్,జనవరి 30 (వార్తాప్రభ) :** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ వద్ద తీవ్ర ట్రాఫిక్ అంతరాయం, డ్రైనేజీ సమస్యలపై మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని కలిశారు. వాహనాల అస్తవ్యస్త పార్కింగ్ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు, చిన్న డ్రైన్స్ కారణంగా మురుగునీరు రోడ్డుపై పొర్లుతుండటాన్ని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే ట్రాఫిక్ ఏసీపీ, వాటర్ వర్క్స్ అధికారులతో పరిశీలన చేయించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188